Visakha Samacharam
MINI FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

V A S BHASKAR
+91 9063233197
yas.bhaskar@yahoo.co.in
EPF
ESIC
LABOUR OFFICE
PSARA LICENCES
CLIENT AUDITS
SECURITY SERVICES
PAYROLL

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 143 విశాఖపట్నం, 15 మార్చి 2024 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఇద్దరు న్యాయమూర్తుల ప్రమాణం



అమరావతి: ఏపీ హైకోర్టులో ఇద్దరు న్యాయమూర్తులు నేడు ప్రమాణం చేశారు. జస్టిస్ బొప్పన వరాహ లక్ష్మీనర్సింహ చక్రవర్తి, జస్టిస్ తల్లాప్రగడ మల్లిఖార్జున రావులతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ న్యాయమూర్తులుగా ప్రమాణం చేయించారు.

ఈ మేరకు గురువారం రాష్ట్ర హైకోర్టులోని మొదటి కోర్టు హాల్లో జరిగిన కార్యక్రమంలో ఇరువురు న్యాయమూర్తులతో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. కాగా, వీరిద్దరూ హైకోర్టులో అదనపు న్యాయమూర్తులుగా పని చేస్తూ న్యాయమూర్తులుగా నియమించబడ్డారు. ఈ ప్రమాణ కార్యక్రమంలో పలువురు హైకోర్టు న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్ ఎస్.శ్రీరామ్, ఏపీ హైకోర్టు బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఘంటా రామారావు, ఏపీ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు జానకి రామిరెడ్డి, రిజిస్ట్రార్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్, బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ రాజధానికి మంచి జరగాలి: సీఎం జగన్



కర్నూలు: కర్నూలులో హైకోర్టు పెడతామని ఇది వరకే చెప్పామని.. ఆ మాటకు కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఉద్ఘాటించారు. గురువారం జిల్లాలో నేషనల్ లా యూనివర్సిటీ భూమి పూజ.. భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

'శ్రీబాగ్ ఒడంబడికలో భాగంగా ఈ ప్రాంతానికి సరైన న్యాయం జరిగేందుకు నేషనల్ లా యూనివర్శిటి దోహదపడుతుంది. హైదరాబాద్‌కు రాజధానిని తరలించే సమయంలోనూ హైకోర్టు ఏర్పాటు చెయ్యాలని తీర్మానించారు. కర్నూలులో హైకోర్టు పెడతామని ఇది వరకే చెప్పాం. నేషనల్ లా యూనివర్శిటి నిర్మాణానికి అడుగులు వేగంగా పడాలని కోరుకుంటున్నాను. రూ.1000 కోట్లతో ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తాం.

(మిగతా 2లో)

## అంతర్జాతీయ స్థాయిలో హిందీ భాషాభివృద్ధికి కృషి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అంతర్జాతీయ స్థాయిలో హిందీ మనుగడను పెంపొందించేందకు కట్టుబడి ఉన్నామని విశ్వ హిందీ పరిషత్తు అధ్యక్షుడు, పద్మభూషణ్ అచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ అన్నారు. కజకిస్తాన్ దేశంలోని అల్మి నగరంలో గురువారం నిర్వహించిన ప్రథమ హిందీ సమ్మేళనంకు యార్లగడ్డ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. పలు యూరేషియన్ దేశాల నుండి ప్రతినిధులు హాజరు కాగా, అక్కడి ఆల్ ఫరాబి విశ్వవిద్యాలయం, భారత విదేశాంగ శాఖ, వివేకానంద కల్చరల్ సెంటర్ , భాతర రాయబార కార్యాలయం సంయిక్తంగా ఈ అంతర్జాతీయ సదస్సును నిర్వహించాయి. ఈ సందర్భంగా అచార్య యార్లగడ్డ ప్రసంగిస్తూ విదేశాలలోని హిందీ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి

(మిగతా 2లో)

## టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జిల్లా విద్యా శాఖ అధికారి ఎల్.చంద్ర కళ వెల్లడించారు. పాత డెయిరీ ఫారం వద్ద గల సంస్థ కార్యాల యంలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ పరీక్షలు ఈనెల 18 నుంచి 30 వరకు జరుగుతాయి అన్నారు. పరీక్షలకు మొత్తం 31,379 మంది హాజరవుతారు. వీరిలో రెగ్యులర్‌గా 28,367, మంది, ప్రైవేట్ గా 3012 మంది పరీకలకు దరఖాస్తు చేయగా, వీరిలో 13,395 మంది బాలికలు, 14,972 మంది బాలురు పరీక్షలు రాస్తారు అన్నారు. జిల్లాలో 138 కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు.

అన్ని సదుపాయాలు కల్పించడం జరిగింది. ఉచిత రవాణా కోసం ఆర్టీసీ బస్సులు లో హాల్ టికెట్ చూపించాలి అని సూచించారు.

అర గంట గ్రీన్ పీరియడ్ వుంటుంది. పరీక్షల్లో ఆరు నుంచి పేపర్లు ఏడుకి పెరిగింది. ప్రశ్న పత్రం మీద క్యు ఆర్ కోడ్ ముద్రించి వుంటుంది. నో మొబైల్ జోన్ ప్రకటించారు. పోలీసులు, ఏ ఎస్ ఎం లు కూడా మొబైల్ ఫోన్లు వాడడం నిషేధం అన్నారు. నిబంధనలు పది వేల జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష వుంటుంది అని హెచ్చరించారు.

ఈ ఏడాది మెరుగైన ఫలితాలు కోసం కృషి చేసాము అని గుర్తు చేశారు. ఈ

(మిగతా 2లో)

## తెదేపా అభ్యర్థుల రెండో జాబితా విడుదల



అమరావతి: తెదేపా అభ్యర్థుల రెండో జాబితా విడుదలైంది. 34 మందితో కూడిన లిస్టను ఆ పార్టీ విడుదల చేసింది. వీరిలో 27 మంది పురుషులు, ఏడుగురు మహిళలు ఉన్నారు. అభ్యర్థుల్లో పీహెచ్‌డీ చేసిన ఒక్కరికి అవకాశం లభించింది. 11 మంది పీజీ చేసిన వారు ఉన్నారు. గ్రాడ్యుయేషన్ చేసిన వారు 9 మంది, ఇంటర్ చదివిన వారు 8 మంది, టెన్త్ పూర్తిచేసిన వారు ఐదుగురికి ఈ జాబితాలో చోటు కల్పించారు..

రానున్న ఎన్నికలకు

(మిగతా 2లో)

## పలు అభివృద్ధి పనులను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులు త్వరతగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన పోలమాంబ ఆలయం నుండి మెంటల్ కేర్, చెస్ట్ ఆసుపత్రి మీదగా బీచ్ రోడ్డు వరకు విస్తరిస్తున్న రోడ్డు అభివృద్ధి పనులతో పాటు స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం, జగదాంబ జంక్షన్ వద్ద క్లాక్ టవర్ మొదలైన అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరతగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పోలమాంబ ఎదురుగా మెంటల్ కేర్, చెస్ట్ ఆసుపత్రి నుండి బీచ్ రోడ్డు వరకు విస్తరిస్తున్న రోడ్డు అభివృద్ధి పనులలో సెంటర్ మీడియన్, ఫుట్ పాత్ లు, లైటింగ్, గ్రీన్ బెల్ట్ లాంటి పనులు పరిశీలించి పనులు మందకొడిగా సాగుతున్నాయని, పెద్ద మొక్కలను సెంటర్ మీడియన్లలో వేయాలని, ఫుట్ పాత్, లైటింగ్, గ్రీన్ బెల్ట్ పనులు త్వరతగతిన పూర్తి చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ వినయ్ కుమార్ ను ఆదేశించారు. గ్రీన్ బెల్ట్ ఏరియాలో వ్యర్థాలు అధికంగా ఉన్నందున వాటిని తొలగించాలని, అవసరమైన చోట అదనపు పారిశుధ్య సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రతినిత్యం ఆ రోడ్డు పరిసరాలను పరిశుభ్రంగా ఉండేవిధంగా చూడాలని 3వ జోనల్

(మిగతా 2లో)

## రాష్ట్రంలో ప్రత్యామ్నాయం కోసమే యునైటెడ్ ఫ్రంట్

### జై భారత్ పార్టీ అధ్యక్షుడు వీవీ లక్ష్మి నారాయణ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో తృతీయ ప్రత్యామ్నాయం కోసమే యునైటెడ్ ఫ్రంట్ ఏర్పాటు చేసాము అని జై భారత్ పార్టీ అధ్యక్షుడు వీవీ లక్ష్మి నారాయణ పేర్కొన్నారు. ఆయన ఎం వి పీ కాలనీ లో గల పార్టీ ఉత్తరాంధ్ర కార్యాలయంలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో సమైక్య పోటీ కోసం విజయ వాడ, బాపట్ల, ప్రాంతాల్లో సమావేశాలు జరిగాయి . దేశంలో 1977 లో ప్రజాస్వామ్యం ప్రమాదకరము లో పడింది అన్న ఉద్దేశంతో కొన్ని పార్టీలు వచ్చాయి.

ఇప్పుడు కూడా ఏపి లో ప్రజాస్వామ్యం ప్రమాదములో పడింది. అందుకే యునైటెడ్ ఫ్రంట్ ఏర్పాటు చేసాము.

కులం, మతం, ప్రాంతీయ విద్వేషం రెచ్చగొట్టి అధికారం పొందుతున్నారు. రాష్ట్రంలో ఎన్నికల నియంతృత్వం తలపిస్తుంది. రాజకీయ పార్టీలలో వ్యక్తి పూజ పెరిగిపోయింది. ఏపి లో వలంటీర్స్ వ్యవస్థ ద్వారా స్థానిక స్వపరిపాలన పోయింది.

చట్టాలు రూపకల్పనలో ప్రజల అభిప్రాయం తీసుకోవడం లేదు.

రాజకీయ పార్టీలుతప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియా దుష్ప్రచారం పరాకాష్ట గీతాంజలి మరణం. భారత్ లో 65 శాతం యువత వుండగా, పార్లమెంట్ సభ్యుల సగటు వయసు మాత్రం 54 అని తెలిపారు. రాష్ట్రంలో గ్రూప్ - 1 రద్దు చేసి మళ్ళీ నిర్వహించాలి అని కోర్టు తీర్పు ఇచ్చింది. రాష్ట్రంలో గల యూనివర్సిటీలాలో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు జరగడం లేదు. రాజకీయాల్లో సీనియర్స్ వల్లనే యువత కు ఛాన్స్ రావడం లేదు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయం ఎంతయినా అవసరం అని పేర్కొన్నారు.

భారత్ లో 77 శాతం సంపద 14 శాతం మంది చేతుల్లోనే వుంది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తున్నారు అని మండి పడ్డారు.

(మిగతా 2లో)

## ఆధార్ తీసుకుని పదేళ్లు పూర్తయిందా.?

### ఉచితంగా ఆధార్‌లో మార్పులు




ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు కేంద్రం ఇచ్చిన గడువు మార్చి 14తో ముగియ నుండడంతో భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ UIDAI కీలక నిర్ణయం తీసుకుంది. ఆధార్ ఉచిత అప్‌డేట్‌కు మరో సారి గడువు పొడిగించింది. అప్ డేట్ చేసుకునేందుకు మూడు నెలలు గడువు ఇస్తున్నట్టు వెల్లడించింది. ఈ మేరకు ఉడాయ్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. దీంతో జూన్ 14 వరకు ఉచితంగా ఆధార్‌లో మార్పులు చేసుకోవచ్చు. తొలుత 2023 మార్చి15 వరకు ఉన్న గడువును డిసెంబరు 14 వరకు పొడిగించింది. తర్వాత 2024 మార్చి 14 వరకు అప్‌డేట్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. తాజాగా మరోసారి గడువు తేదీని పొడిగించింది. ఆధార్ అప్‌డేట్ కోసం ప్రజల నుంచి విశేష స్పందన వస్తుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉడాయ్ ఓ ప్రకటనలో పేర్కొంది. ఆధార్ తీసుకుని పదేళ్లు పూర్తయిన వారు తమ డెమోగ్రఫిక్ వివరాలు అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం ఉడాయ్ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయ్యి లేటెస్ట్ గుర్తింపు కార్డు, అడ్రస్ వివరాలను సబ్మిట్ చేయాలి. రేషన్ కార్డు, ఓటర్ ఐడీ, కిసాన్ ఫొటో పాస్‌బుక్, పాస్‌పోర్ట్ వంటివి గుర్తింపు, చిరునామా రెండింటికీ ధ్రువీకరణ పత్రాలుగా వినియోగించుకోవచ్చు. టీసీ, మార్క్‌షీట్, పాన్/ఇ-ప్యాన్, డ్రైవింగ్ లైసెన్స్ వంటివి గుర్తింపు ధ్రువీకరణ పత్రంగా ఉపయోగపడతాయని తెలిపింది. మూడు నెలలకు

(మిగతా 2లో)

## వైభవంగా సత్తమ్మతల్లి వార్షిక జాతర



సింహాచలం, (విశాఖ సమాచారమ్): సింహాద్రినాథుడి సోదరి, 14 గ్రామాల ప్రజల పొలిమేర దేవత శ్రీ సత్తమ్మతల్లి వార్షిక జాతర గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతీ ఏటా మార్చి 14న అమ్మవారి పుట్టినరోజును పురస్కరించుకొని వార్షిక జాతరను గత కొన్నేళ్లుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తెల్లవారు జామున అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ఆరాధన గావించారు. అనంతరం సర్వాభరణాలుతో అందంగా అలంకరించారు. అనంతరం వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. తెల్లవారు జాము నుంచి వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని పసుపు, కుంకమలు సమర్పించుకున్నారు. ముడుపులు, మొక్కుబడులు చెల్లించుకున్నారు. పలు స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఆలయ కమిటి భక్తులకు

(మిగతా 2లో)

## ఆరిలోవ పోలీస్‌స్టేషన్‌పై ఏసీబీ దాడి



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): అరిలోవ పోలీసు స్టేషన్ పై ఏసీబీ దాడి చేసింది. ఏసీబీ అధికారుల దాడిలో రూ.10 వేలు లంచం తీసుకుంటుండగా ఎస్ఐ చౌదరి హరికృష్ణను ఏసీబీ అడిషనల్ ఎస్పీ శ్రావణి ఆధ్వర్యంలో డీఎస్పీ రమ్య, సీఐ ప్రేమ్కుమార్ దాడి చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొన్నారు. ఈ దాడుల్లో సీఐలు కిషోర్కుమార్, శ్రీనివాసరావు, సతీష్ పాల్గొన్నారు.

(మిగతా 2లో)



# బిజెపి కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



పాడేరు, (విశాఖ సమాచారమ్): అరకు లోయ నియోజకవర్గం పరిధిలో గెలు పే లక్ష్యంగా పనిచేయాలని బిజెపి అరకు అసెంబ్లీ కన్వీనర్ ధర్మరాజు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం అరకు ఉషోదయ రిసార్ట్స్ మీటింగ్ హాల్లో నిర్వహించిన అసెంబ్లీ పరిధిలోగల మూడు మండలాల కార్యకర్తలతో సమావేశమైన ధర్మరాజు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో పొత్తులో భాగంగా బిజెపి కు అసెంబ్లీ లేదా పార్లమెంట్ స్థానం కేటాయించిన సరే కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి బిజెపి పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని అన్నారు. కూటమిలో ఉన్న టిడిపి, జనసేన కార్యకర్తలతో సమన్వయంతో కలిసి పని చేయాలని అన్నారు. అలాగే బూత్ స్థాయి కార్యకర్తలతో కలిసి కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో అమలు చేస్తున్న జల్ జీవన్ మిషన్ మంచినీటి, పీఎం జన్మన్, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన రోడ్లు, ఉపాధి హామీ పథకం, పీఎం కిసాన్ తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ కార్యకర్తలు పనిచేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అరకు అనంతగిరి డుంబ్రిగూడ మండలాల అధ్యక్షులు రామచంద్ర ,తమన్న, రమేష్ మరియు బలరాం, దేవదాసు, నాయుడు, మురళి, మూర్తి 200 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోకివాడలో మేము సిద్ధం... మా బూతు సిద్ధం



రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): మండలం లోని గోకివాడ పంచాయతీ పరిధిలో గురువారం నాడు మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని మండల వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ ప్రభుత్వ పథకాలు పారదర్శకమైనవన్నారు. వివక్షత లేకుండా లంచాలు లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందజేసే వంటి పథకాలున్నాయన్నారు. నాయకులు, కార్యకర్తలు ఎన్నికలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాంబిల్లి మండల అధ్యక్షులు గొట్టిముక్కల శిరీష శ్రీనుబాబు,మండల పార్టీ అధ్యక్షులు పిన్నంరాజు కిషోర్ రాజు, నియోజకవర్గ సచివాలయ కన్వీనర్ నీరుకొండ వెంకట సూర్యనారాయణ,సర్పంచ్ నీరుకొండ శారద,మండల సచివాలయ కన్వీనర్ కోవిరి రామకృష్ణ, ఉప సర్పంచ్ కలవలపల్లి నారాయణరావు, గోకివాడ సచివాలయం కన్వీనర్ ద్వారపురెడ్డి గోవిందరావు,బూతు కన్వీనర్ నీరుకొండ గోవిందరావు, సోషల్ మీడియా సేనాపతి నాయుడు, ఆర్బికే చైర్మన్ పొన్నగంటి కిషోర్ గంగరాజు, గృహ సారథులు, వాలంటీర్లు వైయస్సార్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**పంచాంగం**

**శుక్రవారం 15-03-2024**
**శోభకృత్ నామ సంవత్సరము**
**ఉత్తరాయణం ,శిశిర ఋతువు**
**ఫాల్గుణమాసం**

| | |
|---|---|
| తిథి | : శు. షష్ఠి తె. 03.34 |
| నక్షత్రం | : కృత్తిక రా. 09.25 |
| వర్జ్యం | : ఉ. 09.47 ల 11.20 |

# సికింద్రాబాద్‌లో భారీ అగ్ని ప్రమాదం

సికింద్రాబాద్‌లోని మారేడ్‌పల్లిలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. గురువారం మధ్యాహ్నం ఇన్‌క్రెడిబుల్ ఇండియా కార్యాలయంలో హఠాత్తుగా మంటలు ఎగిసిపడ్డాయి. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వచ్చినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఇన్‌క్రెడిబుల్ ఇండియా కార్యాలయంతో పాటు ఆ చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగలు అలముకున్నాయి. దీంతో కార్యాలయాల నుంచి స్థానికులు భయంతో బయటకు పరుగులుతీశారు. విషయం తెలిసిన పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని, ఫైరింజన్ల సాయంతో మంటలు ఆర్పివేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# లబ్ధిదారులకు ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలో పెద గంట్యాడ/భానోజీతోట ప్రాంతములో 81.68 కోట్లతో నిర్మించిన 1056 గృహాలు అందులో 192 గృహాలు కేవలం ఒక్క రూపాయికే లబ్ధిదారులకు అందించి ఏక కాలంలో ఒక పండుగ వాతావరణంలో సామూహిక గృహ ప్రవేశాలు జరిపి గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి ,టిడ్కో చైర్మన్ శ్రీ.జమ్మాన ప్రసన్న కుమార్ , స్థానిక కార్పొరేటర్ వంశీరెడ్డి, శ్రీ.మూర్తి చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణచేసారు.

టిడ్కో గృహప్రవేశాల పండుగలో లబ్ధిదారుల పట్టాల పంపిణీకి విశిష్ట అతిథిగా విచ్చేసిన ముఖ్య అతిధి నేటి ప్రారంభకులు స్థానిక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్, స్థానిక కార్పొరేటర్స్ వంశీ రెడ్డి, మూర్తి ఇతర ముఖ్య ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరకీ ఘనస్వాగతం పలుకుతూ ప్రారంభోత్సవానికి ఆహ్వానించిన టిడ్కో లబ్దిదారులు.

నేడు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలో పెద గంట్యాడ/ భానోజీతోట ప్రాంతములో 1056 గృహప్రవేశాలు జరిగిన పట్టణాలలో 40 వ పట్టణంగా మొత్తంగా కలిపి 1,30,264 అందులో సుమారుగా రాష్ట్రం మొత్తం మీద 65,000 వేలు టిడ్కో గృహాలను ఉచితంగా అందించి నేడు ఈ ప్రాంతాలలో 192 గృహాలు ఒక్క రూపాయికే అందించి 12 కోట్ల 57 లక్షల 60 వేలరూపాయలు మేర ఇక్కడి లబ్దిదారులకు ఆర్థిక ప్రయోజనం అందించడం జరిగింది.

పేదలకు సామాజిక గౌరవం కల్పించిన అభినవ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారికి హర్షధ్వానాల మధ్య కృతజ్ఞతలు తెలుపుతూ జగనన్న ఫ్లెక్సీకు పూలభిషేకం చేసిన టిడ్కో లబ్దిదారులు.

ఈ కార్యక్రమమునకు విచ్చేసిన ముఖ్య అతిధి నేటి ప్రారంభకులు గౌరవ.ఎం ఎల్ ఏ నాగి రెడ్డి గారు లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ సుమారుగా 15లక్షలు విలువ చేసే సొంత ఆస్థిని గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారు అక్కా చెల్లెమ్మల పేరిట రిజిస్ట్రేషన్ చేసి ఉచితంగా అందజేస్తూ రాష్ట్రము మొత్తము మీద 1,43,600 మంది 300 చదరపు అడుగుల ఇళ్ళ లబ్ధిదారులకు మోపిన ఆర్ధిక భారాన్ని పూర్తిగా మాఫీ చేస్తూ నేడు ఆ లబ్దిదారులకు కేవలం ఒక్క రూపాయికే అన్ని హక్కులతో ఇళ్ళు ఇవ్వడం తద్వారా 9406 కోట్ల మేరకు ఆర్థిక ప్రయోజనము చేకూర్చడం జరిగింది

రాష్ట్ర వ్యాప్తంగా చూస్తే గత ప్రభుత్వం మోపిన ఆర్థిక భారములో 2.62లక్షల మంది టిడ్కో లబ్దిదారులకు సబ్సిడిల రూపములో 11672 కోట్లు,ముందస్తు వాటా ధనము చెల్లింపులో యాభై శాతం రాయితీగా 482 కోట్లు, ఉచిత రిజిస్ట్రేషన్ల రూపములో 1200 కోట్లు, పాటు,మౌలిక వసతులకు మరో 3247 కోట్ల రూపాయలు, సబ్సిడీ మొత్తంగా చూస్తే 16,601కోట్ల భారాన్ని ప్రభుత్వమే బరించే విధముగా మీరు ఆశీర్వదించిన మన జగనన్న ప్రభుత్వమే భరిస్తుందని తెలియజేయడం జరిగింది.

ఈ గృహ ప్రవేశాలు పండుగ కు విచ్చేసిన స్థానిక శాసన సభ్యులు గౌరవ.శ్రీ.తిప్పల నాగిరెడ్డి గారు మాట్లాడుతూ ప్రజలందరీ సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ఈ ప్రభుత్వం ధ్యేయమని రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడం ప్రజలందరి విజయమని అభివర్ణిస్తూ.. ఇటువంటి ప్రభుత్వానికి మీ అందరి ఆశీస్సులు,దీవెనలు ఉండాలని ఆకాంక్షించడం జరిగింది.

ప్రారంభించిన గృహాలలో గౌరవ.ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా లబ్దిదారులకు నూతన వస్త్రాలు అందజేయుట జరిగింది.

ఈ బృహత్తర కార్యక్రమంలో భాగముగా టిడ్కో ఛైర్మన్ గారు మాట్లాడుతూ పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమం అనేది అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టినదని తెలియజేస్తూ,టిడ్కో ఇళ్ళ లబ్దిదారులకు సంబంధించి చేకూరినటువంటి ఆర్థిక ప్రయోజనం మొత్తము ప్రభుత్వమే భరించే విధముగా నిర్ణయం తీసుకోవడం అనేది పేదల పట్ల ముఖ్యమంత్రికి ఉన్నటువంటి అభిమానంనకు నిదర్శనమని తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో టిడ్కో సుపరెంటెన్డింగ్ ఇంజనీర్ శ్రీ.డి.నరసింహమూర్తి గారు,ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ.డి.సుధాకర్, డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీమతి. రవి చంద్ర, యూ.సి.డి.సిబ్బంది, ఉమెన్ ఎంపవర్మేంట్ స్పెషలిస్ట్ శ్రీమతి.అశ్విని గారు,సి.ఎల్.టి.సి మరియు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారు వారి సహచర సిబ్బంది పాల్గొన్నారు.

ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలో పెద గంట్యాడ, భానోజితోట ప్రాంతములో 81.68 కోట్లతో నిర్మించిన 1056 గృహాలు అందులో 192 గృహాలు కేవలం ఒక్క రూపాయికే లబ్ధిదారులకు అందించి ఏక కాలంలో ఒక పండుగ వాతావరణంలో సామూహిక గృహ ప్రవేశాలు జరిపి గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్, స్థానిక కార్పొరేటర్ వంశీ రెడ్డి,మూర్తి చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ .టిడ్కో గృహప్రవేశాల ప్రారంభోత్సవ పండుగలో లబ్ధిదారుల పట్టాల పంపిణీకి అతిధులు గా హాజరైన గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్, స్థానిక కార్పొరేటర్స్ వంశీ రెడ్డి, మూర్తి, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు

**అందరకీ ఘనస్వాగతం పలుకుతూ ప్రారంభోత్సవానికి ఆహ్వానించిన టిడ్కో లబ్దిదారులు.**

ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలో పెద గంట్యాడ/ భానోజీతోట ప్రాంతములో 1056 గృహప్రవేశాలు జరిగిన పట్టణాలలో 40 వ పట్టణంగా మొత్తంగా కలిపి 1,30,264 అందులో సుమారుగా రాష్ట్రం మొత్తం మీద 65,000 వేలు టిడ్కో గృహాలను ఉచితంగా అందించి నేడు ఈ ప్రాంతాలలో 192 గృహాలు ఒక్క రూపాయికే అందించి 12 కోట్ల 57 లక్షల 60 వేలరూపాయలు మేర ఇక్కడి లబ్దిదారులకు ఆర్థిక ప్రయోజనం అందించడం జరిగింది.

పేదలకు సామాజిక గౌరవం కల్పించిన అభినవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారికి హర్షధ్వానాల మధ్య కృతజ్ఞతలు తెలుపుతూ జగనన్న ఫ్లెక్సీకు పూలభిషేకం చేసిన టిడ్కో లబ్దిదారులు.

ఈ కార్యక్రమమునకు విచ్చేసిన ముఖ్య అతిధి నేటి ప్రారంభకులు గౌరవ.ఎం ఎల్ ఏ నాగి రెడ్డి గారు లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ సుమారుగా 15లక్షలు విలువ చేసే సొంత ఆస్థిని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారు అక్కా చెల్లెమ్మల పేరిట రిజిస్ట్రేషన్ చేసి ఉచితంగా అందజేస్తూ రాష్ట్రము మొత్తము మీద 1,43,600 మంది 300 చదరపు అడుగుల ఇళ్ళ లబ్ధిదారులకు మోపిన ఆర్ధిక భారాన్ని పూర్తిగా మాఫీ చేస్తూ నేడు ఆ లబ్దిదారులకు కేవలం ఒక్క రూపాయికే అన్ని హక్కులతో ఇళ్ళు ఇవ్వడం తద్వారా 9406 కోట్ల మేరకు ఆర్థిక ప్రయోజనము చేకూర్చడం జరిగింది.

రాష్ట్ర వ్యాప్తంగా చూస్తే గత ప్రభుత్వం మోపిన ఆర్థిక భారములో 2.62లక్షల మంది టిడ్కో లబ్దిదారులకు సబ్సిడిల రూపములో 11672 కోట్లు,ముందస్తు వాటా ధనము చెల్లింపులో యాభై శాతం రాయితీగా 482 కోట్లు, ఉచిత రిజిస్ట్రేషన్ల రూపములో 1200 కోట్లు, పాటు,మౌలిక వసతులకు మరో 3247 కోట్ల రూపాయలు, సబ్సిడీ మొత్తంగా చూస్తే 16,601కోట్ల భారాన్ని ప్రభుత్వమే బరించే విధముగా మీరు ఆశీర్వదించిన మన జగనన్న ప్రభుత్వమే భరిస్తుందని తెలియజేయడం జరిగింది.

ఈ గృహ ప్రవేశాలు పండుగ కు విచ్చేసిన స్థానిక శాసన సభ్యులు గౌరవ.శ్రీ.తిప్పల నాగిరెడ్డి గారు మాట్లాడుతూ ప్రజలందరీ సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ఈ ప్రభుత్వం ధ్యేయమని రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడం ప్రజలందరి విజయమని అభివర్ణిస్తూ.. ఇటువంటి ప్రభుత్వానికి మీ అందరి ఆశీస్సులు,దీవెనలు ఉండాలని ఆకాంక్షించడం జరిగింది.

ప్రారంభించిన గృహాలలో గౌరవ.ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా లబ్దిదారులకు నూతన వస్త్రాలు అందజేయుట జరిగింది.

ఈ బృహత్తర కార్యక్రమంలో భాగముగా టిడ్కో ఛైర్మన్ గారు మాట్లాడుతూ పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమం అనేది అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టినదని తెలియజేస్తూ,టిడ్కో ఇళ్ళ లబ్దిదారులకు సంబంధించి చేకూరినటువంటి ఆర్థిక ప్రయోజనం మొత్తము ప్రభుత్వమే భరించే విధముగా నిర్ణయం తీసుకోవడం అనేది పేదల పట్ల ముఖ్యమంత్రి గారికి ఉన్నటువంటి అభిమానంనకు నిదర్శనమని తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో టిడ్కో సూపరెంటెన్డింగ్ ఇంజనీర్ శ్రీ.డి.నరసింహమూర్తి ,ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ.డి.సుధాకర్ ,డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీమతి.రవి చంద్ర , యూ.సి.డి.సిబ్బంది, ఉమెన్ ఎంపవర్మేంట్ స్పెషలిస్ట్ శ్రీమతి.అశ్విని గారు,సి.ఎల్.టి.సి మరియు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారు వారి సహచర సిబ్బంది పాల్గొన్నారు.

# (మొదటి పేజీ తరువాయిలు)

## న్యాయ రాజధానికి మంచి జరగాలి: సీఎం జగన్

ఈ యూనివర్సిటీతో పాటు న్యాయపరమైన అంశాలకు సంబంధించిన ఏపీ లీగల్ మెట్రాలాజీకల్ కమిషన్, లేబర్ కమిషన్, వ్యాట్ అప్పిలేట్ కమిషన్, వక్ఫ్ బోర్డ్, మానవ హక్కుల కమిషన్ ఏర్పాటు కానున్నాయని చెప్పడానికి సంతోషిస్తున్నాను. వీటి వల్ల ఈ ప్రాంతానికి మంచి జరగాలని కోరుతున్నాను' అని వ్యాఖ్యలు చేశారు.

## అంతర్జాతీయ స్థాయిలో హిందీ భాషాభివృద్ధికి కృషి

కృషి చేస్తామని, ఇందుకు అయా దేశాలతోని విశ్వ హిందీ పరిషత్తు ఇప్పటికే కార్యాచరణ సిద్ధం చేసిందని వివరించారు. అదే క్రమంలో విదేశాలలోని హిందీ అద్యాపకులు కూడా పలు సమస్యలు ఎదుర్కుంటున్నారని, భారతీయ భాషగా హిందీ ఔన్నత్యాన్ని కాపాడేందుకు వీరు చేస్తున్న కృషి ఎంచదగినదన్నారు. సున్నా డిగ్రీల వాతావరణంలో సైతం అచ్చతెలుగు పంచె కట్టులో గురజాడ తెలుగు కవితల హిందీ అనువాదం చేస్తూ, సందర్భోచితంగా హిందీ కవుల కవితలను ప్రస్తావిస్తూ సాగిన అచార్య యార్లగడ్డ ప్రసంగం ఆహూతులను ఆకర్షించింది. కార్యక్రమానికి హాజరైన వివిధ దేశాల ప్రతినిధులు యార్లగడ్డతో ఛాయాచిత్రాలు దిగేందుకు పోటీ పడుతూ తమ గౌరవాన్ని చాటు కున్నారు.

## టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

పరీక్షలకు 1400 మంది ఇన్విజిలేటర్లు, 300 వరకు సిటింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు అన్నారు.

మీడియా సమావేశంలో విద్యా శాఖ అసిస్టెంట్ కమిషనర్ మురళి మోహన్, డిప్యూటీ ఈ ఓ గౌరీ శంకర్ పాల్గొన్నారు.

## తెదేపా అభ్యర్థుల రెండో జాబితా విడుదల

తెదేపా-జనసేన-భాజపా పొత్తు కుదుర్చుకున్న విషయం తెలిసిందే. సీట్ల సర్దుబాటులో భాగంగా తెదేపా 144 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయనుంది. ఫిబ్రవరి 24న 94 మందితో తొలి జాబితా ప్రకటించగా.. తాజాగా సెకెండ్ లిస్టను వెల్లడించింది. మరో 16 స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.

నరసన్నపేట - బగ్గు రమణ మూర్తి, గాజువాక - పల్లా శ్రీనివాసరావు, చోడవరం - కేఎస్ఎన్ఎస్ రాజు, మాడుగుల - పైలా ప్రసాద్, ప్రత్తిపాడు - వరుపుల సత్యప్రభ, రామచంద్రాపురం - వాసంశెట్టి సుభాష్, రాజమండ్రి రూరల్ - గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రంపచోడవరం - మిర్యాల శిరీష, కొవ్వూరు - ముప్పిడి వెంకటేశ్వరరావు, దెందులూరు - చింతమనేని ప్రభాకర్, గోపాలపురం - మద్దిపాటి వెంకటరాజు, పెదకూరపాడు - భాష్యం ప్రవీణ్, గుంటూరు వెస్ట్ - పిడుగురాళ్ల మాధవి, గుంటూరు ఈస్ట్ - మహ్మద్ నజీర్, గురజాల - యరపతినేని శ్రీనివాసరావు, కందుకూరు - ఇంటూరి నాగేశ్వరరావు, మార్కాపురం - కందుల నారాయణ రెడ్డి, గిద్దలూరు - అశోక్ రెడ్డి, ఆత్మకూరు - ఆనం రాంనారాయణ రెడ్డి, కోవూరు (నెల్లూరు)- వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, వెంకటగిరి - కురుగొండ్ల లక్ష్మీప్రియ, కమలాపురం - పుత్తా చైతన్య రెడ్డి, ప్రొద్దుటూరు - వరదరాజుల రెడ్డి, నందికొట్కూరు (ఎస్సీ) - గిత్తా జయసూర్య, ఎమ్మిగనూరు - జయనాగేశ్వర రెడ్డి, మంత్రాలయం- రాఘవేంద్ర రెడ్డి, పుట్టపర్తి- పల్లె సింధూరా రెడ్డి, కదిరి- కందికుంట యశోదా దేవి, మదనపల్లె- షాజహాన్ బాషా, పుంగనూరు- చల్లా రామచంద్రా రెడ్డి (బాబు), చంద్రగిరి- పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని), శ్రీకాళహస్తి- బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, సత్యవేడు- కోనేటి ఆదిమూలం (ఎస్సీ), పూతలపట్టు- డాక్టర్ కలికిరి మురళీ మోహన్.

## పలు అభివృద్ధి పనులను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్

కమిషనర్ విజయలక్ష్మిని ఆదేశించారు.

తదుపరి స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం ను సందర్శించి స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో అభివృద్ధి పనులను వెంటనే మొదలు పెట్టాలని ఫ్లోరింగు, లైటింగు, టైల్స్, యుపివిసి విండోస్ తో పాటు పలు ఆధునీకరణ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్యాలరీలోని ఆడియన్స్ కూర్చునే సీట్లను పూర్తిగా తొలగించి వాటి స్థానంలో నూతనంగా కుర్చీలను ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

అనంతరం జగదాంబ జంక్షన్ లోని క్లాక్ టవర్ ను పరిశీలించి జంక్షన్ అభివృద్ధితోపాటు క్లాక్ టవర్ పనులు పురోగతిని అడిగి తెలుసుకుని పనులు త్వరతగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగు అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో కార్యనిర్వహక ఇంజనీరు సుబ్బారావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వెంకటేశ్వరరావు, టిపిఓ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రత్యామ్నాయం కోసమే యునైటెడ్ ఫ్రంట్

ఎలెక్టోరల్ బాండ్స్ రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు. దేశంలో జీ ఎస్ టి 65 శాతం పెద ప్రజలే కడుతున్నారు.

మహిళా సాధికారత శూన్యం అన్నారు. ఆర్థిక అసమానతలు పెరిగిపోయాయి. జీరో బడ్జెట్ పాలిటిక్స్ ధ్యేయం అన్నారు. రాజకీయాలు కాదు రాజనీతి కోసం కృషి చేస్తాము అన్నారు. ప్రత్యేక హెూదా అన్ని పార్టీలు ముగించిన అంశం అయ్యింది అని వాపోయారు. రాష్ట్రంలో ఇప్పుడు 11 లక్షల కోట్ల అప్పు వుంది. హెూదా ఇవ్వాలి, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపుతాం అని చంద్ర బాబు కేంద్రంలో అమిత్ షా నుంచి రాత పూర్వక హామీ తీసుకోవాలి అని ట్వీట్ చేశాను అని గుర్తు చేశారు. తాను వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్తర నియోజక వర్గంలో పోటీ చేస్తాను అని ప్రకటించారు.

ఫ్రంట్ సమన్వయ కర్త చంద్ర శేఖర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో రెండు కులాలు, నాలుగు పార్టీల హవా నడుస్తోంది. 85 శాతం బడుగు వర్గాల ప్రజల సంక్షేమం కోసం కొత్త పార్టీ స్థాపన జరిగింది. ఏ పి యునైటెడ్ ఫ్రంట్ స్థాపన కూడా జరిగింది. ఫ్రంట్‌కి కన్వీనర్‌గా లక్ష్మి నారాయణ వ్యవహరిస్తారు అని తెలిపారు. ఆర్‌పిఐ, ఏటిపి తదితర పార్టీ నేతలు , తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి విజయ కుమార్, ఆల్ తెలుగు పార్టీ జాతీయ అధ్యక్షుడు శివ భాగ్యారావు, లిబరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి చెన్న కేశవ, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధార్ తీసుకుని పదేళ్లు పూర్తయిందా.?

## ఉచితంగా ఆధార్‌లో మార్పులు

మించని విద్యుత్, నీటి, గ్యాస్, టెలిఫోన్ బిల్లులను చిరునామా ధ్రువీకరణ పత్రంగా వినియోగించుకోవచ్చని ఉడాయ్ పేర్కొంది. ఉచిత సేవలు 'మై ఆధార్' పోర్టల్ ద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయని తెలిపింది.

## వైభవంగా సత్తమ్మతల్లి వార్షిక జాతర

ప్రసాద వితరణ, అన్నసమారాధన పెద్ద ఎత్తున నిర్వహించింది. సాయంత్రం భారీగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, అధ్యక్షులు పి.వెంకటరావు , కమిటీ సభ్యులు గంట్ల కనకరాజు, బలిరెడ్డి శ్రీనివాసరావు తదితరులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి ఆలయాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. పెద్ద ఎత్తున పూల, విద్యుత్ అలంకరణలు చేశారు.

**ఆలయ అభివృద్ధికి సహకరించండి:**

అమ్మవారిని సింహాచలం దేవస్థానం ఇవో సింగం శ్రీనివాసమూర్తి దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఇవోను ఘనంగా సత్కరించింది. అప్పన్న సోదరిగా విరాజిల్లుతున్న సత్తమ్మతల్లి ఆలయ అభివృద్ధికి సింహాచలం దేవస్థానం తరుపున సహకరించాలని ఈ సందర్భంగా ఆలయ కమిటి ఈవోను కోరింది. ఇందుకు ఇవో సానుకూలంగా స్పందించారు. తమ పరిధి మేరకు ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తామన్నారు. స్థానిక కార్పొరేటర్ రాపర్తి కన్నా , పలువురు ప్రజాప్రతినిధులు, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## ఆరిలోవ పోలీస్‌స్టేషన్‌పై ఏసీబీ దాడి

ఓ కేసు విషయమై ప్రదీప్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేయకుండా ఉండేందుకు సదరు ఎస్ఐ చౌదరి హరికృష్ణ రూ.10 వేలు డిమాండ్ చేశారు. దీంతో ప్రదీప్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఈమేరకు ప్రదీప్ ఎస్ఐకు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు దాడులు చేశారు. కాగా ఎస్ఐఐ చౌదరి హరికృష్ణను ఆరిలోవ పోలీస్ స్టేషన్ అవరణలో ఉన్న టాయిలెట్ రూమ్లోకి తీసుకెళ్లి పది వేల రూపాయలను తీసుకుంటుండగా ఏసీబీ పోలీసులు దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. కాగా ఈ క్రమంలో ఎస్ఐ హరికృష్ణ ఏసీబీ అధికారులను బయటకు నెట్టి పారిపోతుండగా అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. ఏసీబీ అధికారులు ఎస్ఐఐ హరికృష్ణను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# విశాఖ సమాచారమ్

శుక్రవారం 15-03-2024


## శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణము శ్రేయస్కరము

శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణము శ్రేయస్కరము. అభీష్టసిద్ధికి ఈ క్రింద సూచించిన శ్లోకములను 108 మార్లు జపించవలెను. పిల్లల క్షేమార్థము తల్లిదండ్రులు జపము చేయవచ్చును:

1. విద్యాభివృద్ధికి: (14)
సర్వగ సర్వవిద్భాను ర్విష్వక్సేనో జనార్దనః।
వేదో వేదవిదవ్యంగో వేదాంగో వేదవిత్కవిః ॥

2. ఉదర రోగ నివృత్తికి: (16)
భ్రాజిష్ణు ర్భోజనం భోక్తా సహిష్ణు ర్జగదాదిజః ।
అనఘో విజయో జేతా విశ్వయోనిః పునర్వసుః ॥

3. ఉత్సాహమునకు: (18)
వేద్యో వైద్య స్సదాయోగీ వీరహా మాధవో మధుః ।
అతీంద్రియోమహామాయో మహోత్సాహో మహాబలః ॥

4. మేధాసంపత్తికి: (19)
మహాబుద్ధి ర్మహావీర్యో మహాశక్తి ర్మహాద్యుతిః ।
అనిర్దేశ్య వపుః శ్రీమా నమేయాత్మా మహాద్రిధృక్ ॥

5. కంటి చూపునకు: (24)
అగ్రణీ గ్రామణీ శ్రీమాన్ న్యాయో నేత సమీరణః।
సహస్రమూర్ధా విశ్వాత్మ సహస్రాక్ష స్సహస్రపాత్ ॥

6. కోరికలీరేడుటకు: (27)
అసంఖ్యేయో2ప్రమేయాత్మ విశిష్ట శ్శిష్ట క్రుచ్ఛిచిః।
సిద్ధార్థ స్సిద్ధసంకల్పః సిద్ధిద స్సిద్ధిసాధనః ॥

7. వివాహ ప్రాప్తికి: (32)
భూతభవ్య భవన్నాధః పవనః పావనో2నలః ।
కామహా కామక్రుత్కాన్తఃకామః కామప్రదః ప్రభుః॥

8. అభివృద్ధికి: (42)
వ్యవసాయో వ్యవస్థానః సంస్థాన స్థానదో ధ్రువః ।
పరర్ధిః పరమ స్పష్టః స్తుష్టః పుష్ట శ్శుభేక్షణః ॥

9. మరణ భీతి తొలగుటకు: (44)
వైకుంఠ:పురుషః ప్రాణః ప్రాణదః ప్రణవః ప్రుథుః।
హిరణ్యగర్భః శత్రుఘ్నో వ్యాప్తో వాయు రథోక్షజః॥

10. కుటుంబ ధనాభివృద్ధికి: (46)
విస్తారఃస్థావర స్థాణుః ప్రమాణం బీజమవ్యయం ।
అర్థో2నర్థో మహాకోశో మహాభోగో మహాధనః ॥

11. జ్ఞానాభివృద్ధికి: (48)
యజ్ఞ ఇజ్యోమహేజ్యశ్చ క్రతుస్సత్రం సతాంగతిః ।
సర్వదర్శీ నివృతాత్మ సర్వజ్ఞో జ్ఞాన ముత్తమం ॥

12. క్షేమభివృద్ధికి: (64)
అనివర్తీ నివృత్తాత్మ సంక్షేప్తా క్షేమకృచ్ఛివః ।
శ్రీవత్సవక్షా శ్రీవాస శ్రీపతిః శ్రీమతాం వరః ॥

13. నిరంతర దైవ చింతనకు: (65)
శ్రీద శ్రీశ శ్రీనివాసః శ్రీనిధిః శ్రీవిభావనః ।
శ్రీధరః శ్రీకర శ్రేయః శ్రీమాన్ లోకత్రయాశ్రయః ॥

14. దుఃఖ నివారణకు: (67)
ఉదీర్ణ స్సర్వత శ్చక్షు రనీశ శ్శాశ్వత స్థిరః ।
భూశయో భూషణో భూతి ర్విశోక శ్శోక నాశనః ॥

15. జన్మ రాహిత్యమునకు: (75)
సద్గతి స్సత్కృతి స్సత్తా సద్భూతి స్సత్పరాయణః ।
శూరసేనో యదుశ్రేష్ఠ స్సన్నివాస స్సుయామునః ॥

16. శత్రువుల జయించుటకు: (88)
సులభ స్సువ్రత సిద్ధ శ్శత్రుజి చ్ఛత్రు తాపనః !
న్యగ్రోధోదుంబరో2శ్వత్థ శ్చాణూరాంధ్ర నిషూధనః॥

17. భయ నాశనమునకు: (89)
సహస్రార్చి స్సప్తజిహ్వ స్సప్తైధా స్సప్తవాహనః ।
అమూర్తిరణఘో2చింత్యోభయక్రుద్భయనాశనః ॥

18. మంగళ ప్రాప్తికి: (96)
సనాత్సనాతన తమః కపిలః కపి రవ్యయః ।
స్వస్తిద స్వస్తిక్రుత్ స్వస్తి స్వస్తిభుక్ స్వస్తిదక్షిణః ॥

19.ఆపదలు తొలగుటకు, లోక కల్యాణమునకు: (97 & 98)
అరౌద్రః కుండలీ చక్రీ విక్రమ్యూర్జిత శాసనః ।
శబ్దాదిగ శ్శబ్దసహ శ్శిశిర శ్శర్వరీకరః ॥
అక్రూరః పేశలో దక్షో దక్షిణః క్షమిణాం వరః ।
విద్వత్తమో వీతభయః పుణ్యశ్రవణకీర్తనః ॥

20. దుస్వప్న నాసనమునకు: (99)
ఉత్తారణో దుష్కృతిహా పుణ్యోదుస్వప్న నాశనః ।
వీరహా రక్షణ స్సంతో జీవనం పర్యవస్థితః ॥

21. పాపక్షయమునకు: (106)
ఆత్మయోనిస్స్వయం జాతో వైఖాన స్సామగాయనః ।
దేవకీ నందన స్రష్టా క్షితీశః పాపనాసనః ॥

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం, మార్చ్ 14: జిల్లాలో రోడ్డు ప్రమాద మరణాలు సంభవించకుండా అవసరమైన పటిష్టమైన రవాణా భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎ . మల్లికార్జున అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ గురువారం సాయంత్రం జిల్లా రోడ్డు భద్రతా సమావేశం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇందుకు సంబంధించి రవాణా, జీవీఎంసీ , పోలీస్, జాతీయ రహదారి, ఆర్అండ్బి, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వలన ప్రమాదాల శాతం తగ్గు ముఖం పట్టినట్లు తెలిపారు. జిల్లాలో 26 శాతం ప్రమాదాలు , 32 శాతం మరణాలు తగ్గుముఖం పట్టాయని ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు మనం తీసుకొనే చర్యలు ప్రయోజనం కలిగించే విధంగా ఉండాలన్నారు . జాయింట్ ఇన్స్పెక్షన్ లో గుర్తించిన లోపాలకు సంబంధించిన పనులను వెంటనే పూర్తి చేయాలని తెలియజేశారు.

తెలుగుతల్లి ఫ్లైఓవర్ పై వాహనాల రాకపోకలు అధిక వేగంతో ఉన్నాయని, ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని జీవీఎంసీ, ఆర్టీఏ, పోలీస్ అధికారులు జాయింట్ తనిఖీ చేసి ఫ్లై ఓవర్ డిజైన్ లోపాలు గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పట్టణ రద్దీ ప్రాంతాల్లో ప్రైవేట్ స్థలాల్లో వాహనాల పార్కింగ్ కొరకు స్థల యాజమాన్యాలతో అంగీకారం చేసుకొని పార్కింగ్ ఏర్పాటుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ జీవీఎంసీ కమిషనర్ కు సూచించారు. దీనివలన రోడ్లపై కార్లు, బైకులు నిలుపుదల చేయకుండా నిరోదించవచ్చని అన్నారు . పలు రద్దీ కూడళ్ల వెడల్పు పనులు త్వరిత గతిన ప్రారంభించి పూర్తి చేయాలని జీవీఎంసీ అధికారులకు తెలిపారు .

సింహాచలం వద్ద బీఆర్టీఎస్ పనుల పురోగతి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోడ్ల పై మొక్కల ట్రిమ్మింగ్ పనులు ఎప్పటికప్పుడు చేయాలన్నారు . ట్రాఫిక్ సిగ్నల్స్ సింక్రనైజేషన్ పనులు పూర్తి చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు.

రోడ్డు భద్రతా సంకేతాలు, పేవ్మెంట్ గుర్తులు మరియు ట్రాఫిక్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్లకు ఇరువైపులా పెద్ద సైజులో సూచిక బోర్డులను , అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్స్ , రంబుల్ స్ట్రిప్పులు ఏర్పాటుచేయాలని ఎన్ హెచ్ అధికారులకు ఆదేశించారు . అదేవిదంగా ప్రమాదకరంగా ఉన్న హోర్డింగ్స్ , వినియోగంలో లేని సిగ్నల్ లైట్లు , వైర్లు తొలగించాలని జీవీఎంసీ అధికారులకు ఆదేశించారు .



మానవ తప్పిదాలతోనే అత్యధిక శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు . మద్యం సేవించి , హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ లేకుండా, సెల్ ఫోన్ వినియోగిస్తూ ఆయా వాహనాలను నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పెద్ద ఎత్తున డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కూడా ముమ్మరంగా చేపట్టాలన్నారు . జిల్లాలో గత సంవత్సరం డ్రంక్ అండ్ డ్రైవ్ క్రింద 11, 190 కేసులు నమోదు జరిగిందని , వీరిలో 107 మందికి జైలు శిక్షలు పడినట్లు పేర్కొన్నారు . 657 మంది కమ్యూనిటీ సేవ విధులు చేసారని తెలిపారు. సుమారు రూ. 4 కోట్లు జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. మొత్తం 1140 మంది డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ చేసినట్లు ఆయన చెప్పారు.

ఇన్సూరెన్స్ లేకపోయినా హిట్ , రన్ ప్రమాదాలలో చనిపోయిన వారికి రూ.2 లక్షలు, క్షతగాత్రులకు యాభై వేల రూపాయలు సంబంధిత ఆర్డీవోలు ద్వారా అందించాలని ఆయన అన్నారు.

సీత కొండ మలుపు ప్రాంతంలో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని వారం రోజుల్లో తగు చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి, ఆర్టిఏ , పోలీస్, వీఎంఆర్డిఏ అధికారులను ఆదేశించారు.

స్కూలు , కళాశాల యాజమాన్యాలు ప్రమాదాల నివారణకు కమిటీలు ఏర్పాటు చేసి సలహాలు సూచనలు జిల్లా రోడ్డు భద్రత కమిటీకి తెలియజేయాలన్నారు.

ఐరాడ్ యాప్ లో వైద్య ఆరోగ్యశాఖ , పోలీస్ , ఆర్టిఏ సిబ్బంది ప్రతి ప్రమాదాన్ని వివరాలను ఈ యాప్ లో తప్పకుండా నమోదు చేయాలని అన్నారు.

కూర్మన్నపాలెం నుంచి లంకెలపాలెం వరకు రోడ్డు మధ్యలో గ్రిల్ సరిగా లేనందున ప్రమాదాలు జరుగుతున్నాయని తక్షణమే గ్రిల్ ఏర్పాట్లు చేయాలని జీవీఎంసీ అధికారులు ఆదేశించారు.

జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ మాట్లాడుతూ రోడ్డుపై ట్రాఫిక్ సైన్ బోర్డ్స్ హాస్పిటల్స్ , స్కూల్ జోన్ ప్రాంతాల్లో ఏర్పాట్లుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. తెలుగు తల్లి ఫ్లైఓవర్ పై జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించే చర్యలు తీసుకుంటామని అన్నారు . పలు ప్రాంతాల లో అవసరం మేరకు స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్స్ అన్నిచోట్ల పునరుద్ధరిస్తున్నామని అన్నారు . ట్రాఫిక్ సిగ్నల్స్ సింకర్నీజేషన్ కొరకు పలు సంస్థల తో అధ్యయనం చేస్తున్నామని తెలిపారు.

ఉప రవాణా కమిషనర్ జి.సి. రాజారత్నం గత సమావేశం నుండి ఇప్పటి వరకు చేసిన పనులని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కలెక్టర్ కు వివరించారు .

ఈ సమావేశంలో పోలీస్, జీవీఎంసీ , ఆర్అండ్బి , పంచాయతీరాజ్ ,ఎపిఇపిడిసిఎల్ , డిటిసి కార్యాలయం సిబ్బంది , వైద్య ఆరోగ్య శాఖ , పలువురు ఎన్హెచ్, పోలీస్, ఆర్టిసి, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రిజర్వ్ బ్యాంకు మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ మోదీ గురించి వ్రాసిన వ్యాసం




నరేంద్ర మోదీ అధికారములోకి రాకుంటే ఈరోజు భారతదేశ ఆర్థిక వ్యవస్థ యెంత అధ్వాన్నంగా ఉండేదో పూర్తి ఆధారాలతో రిజర్వ్ బ్యాంకు మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ ధైర్యంగా వ్రాసిన సంచలన వ్యాసానికి తెలుగు స్వేచ్ఛానువాదము.ఈ వ్యాసాన్ని భారతపౌరులు, జాతీయభావాలు గలవారు ముఖ్యంగా హిందువులమని చాటుగా అనుకునేవారు విధిగా చదవాలి.

ఏ దేశ ప్రభుత్వమైనా మొదట చేయాల్సింది తమ దేశ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం గావించడం,రుణ విముక్తి గావించడం,దేశ జి.డి.పిని పెంచుకోవడం, అంతర్జాతీయ స్థాయిలో తన దేశాన్ని నిలదొక్కుకునే విధంగా చేయడం, ఇంటా, బయట శత్రువులను అణచి వేయడం, సైనిక పాటవాన్ని, పటాలాన్ని పెంచుకోవడం మరియు అత్యాధునిక ఆయుధాలను సమకూర్చుకో వడం.

ఈ విషయాలలో నరేంద్ర మోదీ రాక పూర్వం భారత్ యెలా ఉండింది. వచ్చాక ప్రస్తుతం ఎలా వుంది?అని బేరీజు వేసుకున్నప్పుడే అతడి పాలనా దక్షత దేశ ప్రజలకు అర్థమవుతుంది.వారు 2014 మే 26 వ తేదీన మన్మోహన్ సింగ్ నుండి 14 వ భారతదేశ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు.

మన్మోహన్ సింగ్ నేతృత్వములోనున్న యూ.పి.ఏప్రభుత్వ హయాములో అగస్టు,29,2013 నఈ దేశ మీడియా ఒక సంచలన వార్త ప్రచురించింది.

అది అంతర్జాతీయ స్థాయిలో మన భారతదేశ ప్రతిష్టను దిగజార్చింది.అదేమంటే అప్పటి కేంద్ర ప్రభుత్వ వాణిజ్య,పరిశ్రమల శాఖ మంత్రి ఆనంద్ శర్మ దేశములోని 5 లక్షల 57 వేల కిలోల బంగారములో 5 లక్షల కిలోల బంగారాన్ని తీసివేయాలని నిర్ణయిం చింది. అంటే 90% గోల్డ్ కార్పస్ ను తనఖా పెట్టాలని నిర్ణయించిందన్న మాట.ఈ వార్త మన దేశ ఆర్థిక పరిస్థితి యెంత క్లిష్ట స్థితిలో ఉందో చెప్పకనే చెబుతుంది.ఆర్థిక నిపుణుడని సర్టిఫికేటు పొందిన మన్మోహన్ సింగ్ పది సంవత్సరాల పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థను యెంత దిగజార్చారో తెలుస్తుంది.

అప్పుడు మనదేశ గోల్డ్ కార్పస్ నిల్వలు కేవలం

5 లక్షల 57 వేల కిలోలు మాత్రమే .అప్పుడు పది గ్రాముల బంగారం ధర రూ.27,750లు. అంటే,మొత్తం బంగారం విలువ రూ.1.38 లక్షల కోట్లు.

ఈ వార్త ప్రచురించ బడ్డాక దేశప్రజలు అగ్రహోదగ్రులై అభద్రతకు గురై ఒత్తిడికి లోనయ్యారు.అప్పుడు వాణిజ్యశాఖా మాత్యులు ఆనంద్ శర్మ తన ప్రతిపాదనను ఉపసంహరించుకొని తన అభిప్రాయాన్ని మీడియా తప్పుగా ప్రచురించిందని,సవరణ వివరణనిచ్చారు.

ఆ తరువాత రెండు,మూడు సంఘటనలతో భారతదేశ ఆర్థిక వ్యవస్థ కుదేలయింది.అంతర్జాతీయంగా భారతదేశ పరువు పోతుందని బంగారాన్ని కుదువబెట్టే చర్యను మానుకొన్నారు.

మరి ఆర్థిక దుస్థితినుండి బయటపడడానికి మన్మోహన్ సింగ్ నేతృత్వములోని యూ.పి.ఏ. ప్రభుత్వము చేసిన పని అప్పు చేయడం.అదే,విదేశీ కరెన్సీ,నాన్ రెసిడెంట్ డిపాసిట్(F.C.N.R[B])ద్వారా 25బిలియన్ల రుణాలు +32.32 బిలియన్ల (రూ2.23లక్షల కోట్లు)రుణం తీసుకొంది.

మోదీ అధికారములోకి వచ్చేనాటికి 5 లక్షల 57 వేల కిలోల బంగారము మరియు 2.23 లక్షల కోట్ల రుణమున్నది.

ఆ రుణాన్ని వడ్డీతో సహా మోదీ ప్రభుత్వం చెల్లించింది.

బంగారం నిల్వలను 5.57 టన్నులనుండి 148 టన్నులకు పెంచారు.

30 వ జూన్ 2021 నాటికి దేశంలో బంగారం నిల్వలు 705 టన్నులయ్యాయి.

తమ కాంగ్రెస్ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ హయాములో జరిగిన దివాలాకోరు ఆర్థిక వ్యవస్థను కప్పిపుచ్చి రాహుల్ గాంధీ కాంగ్రెస్ మరియు కమ్యూనిస్టు పార్టీలకు వత్తాసు పలికే Lutyens media సైకోఫాంటిక్ జర్నలిస్టులు ప్రధాని నరేంద్ర మోదీ దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేస్తున్నారని నిరంతరం దుఃఖం నటిస్తున్నారు.

1. అప్పటి RBI గవర్నర్ రఘురామ్ రాజన్ యొక్క ఈ ఒప్పుకోలు చదవండి.

https://indianexpress.com/article/business/banking-and-finance/fcnr-bonds-were-least-bad-option-to-raise-dollars-raghuram-rajan-3011772

2. మోదీ ప్రభుత్వం ఆ రుణాన్ని తిరిగి చెల్లించింది. దీన్ని ధృవీకరించడానికి ఈ లింక్పై క్లిక్ చేసి ని చదవండి.

https://www.thehindubusinessline.com/money-and-banking/fcnr-deposits-of-2013-set-to-mature-reserve-bank-ready-to-tackle-volatility/article8472235.ece

కాంగ్రెస్, కమ్యూనిస్టు మున్నగు పార్టీల తప్పుడు ప్రచారాలను తెలుసుకొని అర్థం చేసుకోండి.

కావున దేశ ప్రయోజనాల దృష్ట్యా మేలుకోండి.

స్వతంత్ర భారత చరిత్రలో ఇప్పటి వరకు యెవరూ చేయలేని పనిని నరేంద్ర మోదీ ఈ 7 ఏళ్లలో చేశారు.

**తొలి విజయం:**మన దేశాన్ని 200 ఏళ్ల పాటు బానిసలుగా మార్చిన బ్రిటన్ దేశములో జరిగిన 53 కామన్ వెల్త్ దేశాల సమావేశంలో నరేంద్ర మోదీగారు జనరల్ ప్రెసిడెంట్ అయ్యాడు.దీనికి ప్రతి భారతీయుడు గర్వించాలి.మరియు అతడి వక్షస్థలం విశాలం కావాలి.

**రెండవ విజయం:** UN హ్యూమన్ రైట్స్ కౌన్సిల్లో భారత్కు భారీ విజయం లభించింది, అందు సభ్యుడగుటకు 97 ఓట్లు అవసరం,కాగా మనకు 188 ఓట్లు వచ్చాయి.ఇది చూశాక ,భారత ప్రజలు నరేంద్ర మోడీ విదేశాలకు ఎందుకు వెళ్ళాడని ఇంకా అడుగుతారా?

**మూడవ విజయం:**ప్రపంచంలోని 25 అత్యంత శక్తివంతమైన దేశాల జాబితా విడుదలైంది.అందు భారత్ ఉండడం,పాకిస్తాన్ లేకపోవడం గర్వం కాదంటారా?

నాల్గవ విజయం:మన నెలవారీ పన్ను వసూళ్లు 1 లక్ష కోట్లకు చేరుకొంది.ఇది రైల్వే ప్లాటుఫామ్ పైన టీ అమ్మిన నరేంద్రమోదీ ఆర్థశాస్త్ర పరిమళం కాదా?

**ఐదవ విజయం:**నూతన సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటులో అమెరికా మరియు జపాన్లను వెనక్కి నెట్టి భారతదేశం రెండవ స్థానానికి చేరుకుంది.

**ఆరవ విజయం:**2017-18లో సౌరశక్తి ఉత్పత్తి రెండింతలయింది.దీన్ని చూసి చైనా, అమెరికాలు కంగుతిన్నాయి.

**ఏడవ విజయం:**ఆకాశాన్నంటుతున్న భారతదేశ జి.డి.పిని చూడండి.మన దేశ జి.డి.పి 8.2% కాగా,చైనాది 6.7% మరియు అమెరికాది 4.2%. నరేంద్రుడు విదేశాలకు ఎందుకు వెళ్ళాడో ఇప్పుడు భారతీయులకు అర్థమై యుండాలి.

**ఎనిమిదవ విజయం**:భూమి,జలము మరియు ఆకాశం అనే మూడు ప్రాంతాల నుండి సూపర్ సోనిక్ క్షిపణులను ప్రయోగించిన మొదటి దేశం మన భారతదేశం.ఇది రాజరాజనరేంద్రుని యుగం.

**తొమ్మిదవ విజయం**:70 ఏళ్లలో పాకిస్థాన్ పేదరికాన్ని ఎప్పుడూ చవి చూడలేదు, కానీ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక దొంగనోట్ల రద్దుతో పాకిస్తాన్ దరిద్రంగా మారింది.

**పదో విజయం:** 2014లో కాంగ్రెస్ రక్షణ మంత్రి ఎ.కె.ఆంథోనీ దేశం ఆర్థిక దుస్థితిలో ఉందని, మనము రాఫెల్, చిన్న జెట్ కూడా కొనలేని స్థితిలో ఉన్నామని అన్నారు.కాని నరేంద్రుడి హయాములో,

రాఫెల్ డీల్ కుదిరింది.ఎస్-400 కూడా తీసుకుంటోంది.

మరి కాంగ్రెస్ హయాంలో దేశ సొమ్ము ఎక్కడికి పోయింది?

**పదకొండవ విజయం**:సైన్యం బుల్లెట్ ప్రూఫ్ స్కార్పియో యొక్క రక్షణ కవచాన్ని పొందగలిగింది.

జమ్మూ కాశ్మీర్లో సైన్యానికి 2500 బుల్లెట్ ప్రూఫ్ స్కార్పియోలు అందించబడ్డాయి.

**పండ్రెండవ విజయము**:ఈ 4 సంవత్సరాలలో భారతదేశములో యెంత అభివృద్ధి జరిగిందో నేను మీకు చెబుతాను.

ఆర్థిక వ్యవస్థలో ఫ్రాన్స్ను వెనక్కి నెట్టి భారత్ 6 వ స్థానానికి చేరుకుంది.

**పదమూడవవిజయం:**ఆటోమొబైల్ రంగములో జర్మన్ ను వెనక్కి నెట్టి భారత్ 4 వ స్థానంలో నిలిచింది.

**పద్నాలుగో విజయం:**విద్యుత్ ఉత్పత్తిలో రష్యా వెనుకబడి పోగా,భారత్ 3వ స్థానంలో నిలిచింది.

**పదిహేనవ విజయం** :వస్త్ర ఉత్పత్తిలో ఇటలీని అధిగమించి,భారత్ రెండవ స్థానానికి చేరుకుంది.

**పదహారవ విజయం:**మొబైల్ ఉత్పత్తిలో వియత్నాం వెనుకబడి పోగా,భారత్ రెండవ స్థానంలో నిలిచింది.

**పదిహేడవ విజయం:** ఉక్కు ఉత్పత్తిలో జపాన్ను అధిగమించి భారత్ రెండవ స్థానానికి చేరుకుంది.

**పద్దెనిమిదవ విజయం:**చక్కెర ఉత్పత్తిలో బ్రెజిల్ను అధిగమించి భారత్ నెంబర్ వన్ గా నిలిచింది.

**పంతొమ్మిదవ విజయం**:శ్రీ రామమందిరం, ఆర్టికల్ 370, ట్రిపుల్ తలాక్, మరియు యువతులకు వివాహ వయస్సు 18 నుండి 21 సంవత్సరాలకు బిల్లులను ప్రవేశపెట్టి విజయాన్ని సాధించారు.యూనిఫాం సివిల్ కోడ్, జనాభా నియంత్రణ చట్టములు చేయుటకు అడుగులు పడుతున్నాయి.

**ఇరువదవ విజయం:**గాఢ నిద్రలోనున్న హిందువులలో, జాతీయవాదాన్ని మేల్కొల్పారు. ప్రపంచం మొత్తం మీద 125 కోట్ల మంది ఉన్న హిందువులకు తమకంటూ ఒక్క దేశం కూడా లేదనే విషయం చెప్పగలిగారు.

దీన్నే నరేంద్ర మోదీ యుగం అంటారు.

మోదీ ప్రభుత్వంలో ఉగ్రవాదులు కాశ్మీర్ లోయల నుంచి తుడిచిపెట్టుకుపోతున్నారు.

లష్కరే తోయిబా ఉగ్రవాది నవేద్ వట్ హతమయ్యాడు.

హిజ్బుల్కు చెందిన ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు.

8 నెలల్లో, 72 మందిని హురాన్ సమీపంలో, 230 మంది ఉగ్రవాదులను నరకానికి పంపారు.

కాంగ్రెసు పార్టీ ఉగ్రవాదులను చూచి భయందోళనలకుగురికాగా,నరేంద్ర సింగమును చూచి ఉగ్రవాదులు భయాందోళనలకు గురవుతున్నారు.

కాంగ్రెసు హయాములో భారత సైన్యం ఉగ్రవాదులకు భయపడగా,నరేంద్రుని పాలనలో, ఉగ్రవాదుల దాడి కొరకు సైన్యం విజృంభిస్తున్నది.

తమ అవినీతి వ్యూహాలు ఫలించలేకపోతున్నాయని, కాంగ్రెస్, కమ్యూనిస్టులు., తృణమూల్, టి.ఆర్.ఎస్.యు, సమాజ్ వాది, బహుజనసమాజ్, యం.ఐ.యం మున్న గునపన్ని, నరేంద్రుడనే అభిమన్యుడిని చంపాలని అనగా 2024 సార్వత్రిక ఎన్నికలలో ఓడించేందుకు పద్మవ్యూహం పన్నుతున్నారు.రోజురోజుకు నరేంద్రమోదీజీకి పెరుగుతున్న కీర్తిప్రతిష్టలను చూసి ప్రతిపక్ష పార్టీలన్ని కంగు తింటున్నాయి.కానీ ఆ అవినీతిపర పార్టీలు మోదీని ఏం చేయలేవు.ద్వాపర యుగములో అభిమన్యుడు పద్మవ్యూహాన్ని ఛేదించడం తల్లి గర్భంలో యున్నప్పుడు గ్రహించాడు. ఈమోడి రూప అభిమన్యుడు పద్మవ్యూహాన్ని ప్రవేశించి,తిరిగి ఛేదించుకొని రాగల విద్యలను భరతమాత ఒడిలో నేర్చుకొన్నాడు.ఆమె అజేయురాలు, తన పుత్రుడైన నరేంద్రుడిని అజేయుడగుటకు ఆశీర్వదిస్తున్నది.

2024లో భరతమాత పుత్రుడిని గతంలోకంటె భారీ మెజారిటీతో గెలిపించేలా ఈరోజు మనమందరం ఒక తీర్మానం చేద్దాం, ఆ సంఖ్య ఎవరూ చేరుకోలేని విధంగా గిన్నిస్ బుక్లో నమోదవ్వాలి.

2024లో నరేంద్రుడిని తిరిగి భారత ప్రధానిని చేయవలయునని భారత ప్రజలందరికి నమస్కరిస్తున్నాను.

# ఉల్లిపాయ ఇలా వాడితే తప్పకుండా జుట్టు పెరుగుతుంది





నేటి బిజీ ప్రపంచంలో అన్ని వయసుల వారు ఎదుర్కొంటున్న సమస్య జుట్టు రాలడం. ఇలా జుట్టు రాలిందని పశ్చాత్తాపపడే వారు చాలా మంది ఉన్నారు. దీంతో చాలా మందికి రాత్రి నిద్ర పోయింది. జుట్టు రాలినప్పుడు చాలా మంది ఒత్తిడికి గురవుతారు. ఇటువంటి అధిక జుట్టు నష్టం ఒక వ్యక్తికి చాలా సమస్యలను కలిగిస్తుంది.

**జుట్టు పెరుగుదలకు ఉల్లిపాయ ఎలా ఉపయోగించాలి?** మన ఇంటి వంటగదిలో ఉల్లిపాయలతో జుట్టు రాలడాన్ని ఆపవచ్చు. ప్రధానంగా ఉల్లిపాయ జుట్టు పెరుగుదలను కూడా ప్రేరేపిస్తుంది. ఎందుకంటే ఉల్లిపాయల్లో సల్ఫర్ ఎక్కువగా ఉంటుంది. ఈ సల్ఫర్ రక్త ప్రవాహాన్ని పెంచుతుంది మరియు కొల్లాజెన్ ఉత్పత్తిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. జుట్టు పెరుగుదలకు కారణమయ్యే కారకాలలో కొల్లాజెన్ ఒకటి.

**హెయిర్ ఫాల్ ను ఒక్క వారంలో అరికట్టాలంటే తలకు వెల్లుల్లిని వాడండి...** సరే, జుట్టు రాలడాన్ని నివారించడానికి ఉల్లిపాయను ఎలా ఉపయోగించాలో మీరు అడగవచ్చు. జుట్టు రాలడాన్ని నివారించడానికి మరియు జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి ఉల్లిపాయను ఉపయోగించే మార్గాలు ఇక్కడ ఉన్నాయి.

**ఉల్లిపాయ రసం మరియు బాదం నూనె:** బాదం నూనెతో ఉల్లిపాయ రసాన్ని మిక్స్ చేసి మీ తలకు పట్టించి బాగా మసాజ్ చేసి 20 నిమిషాలు నాననివ్వండి మరియు తేలికపాటి షాంపూతో కడగాలి. అందువల్ల, బాదం నూనె జుట్టుకు మెరుపును ఇస్తుంది, ఉల్లిపాయ రసం జుట్టు షాఫ్ట్‌ను బలపరుస్తుంది, జుట్టు రాలడాన్ని నివారిస్తుంది మరియు దాని పెరుగు దలను ప్రేరేపిస్తుంది.

**ఉల్లిపాయ రసం మరియు కొబ్బరి నూనె:** కొబ్బరి నూనె కూడా జుట్టు రాలడాన్ని నిరోధిస్తుంది. అలాంటి కొబ్బరినూనెలో 2 టేబుల్ స్పూన్లు తీసుకుని అందులో 1 టేబుల్ స్పూన్ ఉల్లిపాయ రసం కలిపి తలకు పట్టించి మసాజ్ చేసి 30 నిమిషాలు నానబెట్టి తర్వాత కడిగేయాలి.

**ఉల్లిపాయ రసం మరియు ఆలివ్ నూనె:** జుట్టు రాలడాన్ని నివారించడానికి ఉల్లిపాయ రసం మరియు ఆలివ్ ఆయిల్ చాలా మంచి కలయిక. ఈ మిశ్రమాన్ని తలపై బాగా మసాజ్ చేసి, 30 నిమిషాలు నాననివ్వండి, తర్వాత తేలికపాటి షాంపూతో శుభ్రం చేసుకోండి.

**ఉల్లిపాయ రసం మరియు వెచ్చని నీరు** : గోరువెచ్చని నీటిలో ఉల్లిపాయ రసాన్ని మిక్స్ చేసి, తలకు బాగా మసాజ్ చేసి, 20 నిమిషాల పాటు నాననివ్వండి, తర్వాత షాంపూతో శుభ్రం చేసుకోండి. ఇలా వారానికోసారి చేస్తే నెలలోపు జుట్టు రాలడాన్ని పూర్తిగా నివారించవచ్చు.

**ఉల్లిపాయ రసం మరియు నిమ్మ:** ఉల్లిపాయ రసాన్ని నిమ్మరసంలో కలిపి తలకు మసాజ్ చేయడం వల్ల జుట్టు రాలడం అరికట్టడంతోపాటు చుండ్రు తొలగిపోయి శిరోజాలు శుభ్రంగా ఉంటాయి.

**ఉల్లిపాయ మరియు పెరుగు:** ఉల్లిపాయను గ్రైండ్ చేసి కొంచెం పెరుగుతో కలిపి తలకు పట్టించి 45 నిమిషాల పాటు నానబెట్టి, తేలికపాటి షాంపూతో కడిగేస్తే జుట్టు రాలడాన్ని నివారిస్తుంది మరియు జుట్టు మృదుత్వాన్ని కాపాడుతుంది.

# అరటిపండు తింటే థైరాయిడ్ కంట్రోల్‌లో ఉంటుందా..!



ఒక దశాబ్దకాలంగా థైరాయిడ్ సమస్య ఎక్కువతోంది. ఇటీవల థైరాయిడ్ సమస్యతో బాధపడేవారి సంఖ్య బాగా పెరిగిపోయింది. అంచనా ప్రకారం, భారతదేశంలో దాదాపు 42 మిలియన్ల మంది ప్రజలు థైరాయిడ్ సమస్యతో బాధపడుతున్నారు. పురుషుల కంటే.. స్త్రీలలో థైరాయిడ్ వచ్చే ప్రమాదం 10 రెట్లు ఎక్కువ. ప్రతి 8 మంది మహిళల్లో ఒకరికి థైరాయిడ్ ఉంది. థ్కైరాయిడ్ హార్మోను సవ్యంగా విడుదల్కైనప్పుడే శరీరంలో ప్రతి కణం సరిగ్గా పనిచేసి, జీవక్రియ పనితీరు బాగుంటుంది. థైరాయిడ్ హార్మోన్ విడుదలలో ఎప్పుడైతే సమతుల్యం లోపిస్తుందో అప్పుడు ఇబ్బందులు తప్పవు. శ్వాసవ్యవస్థ, గుండె, నాడీ, జీర్ణవ్యవస్థ, సంతానోత్పత్తి వ్యవస్థ... ఇలా చాలా వాటిపై థైరాయిడ్ హార్మోన్ ప్రభావం ఉంటుంది. హైపోథలామస్, పిట్యూటరీ, థైరాయిడ్ వ్యవస్థలలో మార్పులు రావడం వల్ల థైరాయిడ్ గ్రంథి పనితీరులో మార్పులు వచ్చి.. హైపర్ థైరాయిడిజమ్, హైపోథైరాయిడిజం వంటి సమస్యలు వస్తాయి.

థైరాయిడ్ కారణంగా బరువు పెరగడం లేదా తగ్గడం, జుట్టు రాలడం, అలసట, నెలసరి సక్రమంగా రాకపోవడం, గర్భం దాల్చకపోవడం.. వంటి ఎన్నో సమ స్యలు ఎదురవుతుంటాయి. థైరాయిడ్ సమస్యకు దూరంగా ఉండటానికి, థైరాయిడ్ ఉంటే కంట్రోల్‌లో ఉంచు కోవాలంటే.. లైఫ్‌స్టైల్ మార్పులు చేసుకుని, మంచి ఆహారం తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

**ప్రొబయోటిక్స్..** ప్రొబయోటిక్స్ థైరాయిడ్ సమస్యకు చెక్ పెడతాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి డైరీ ఉత్పత్తులలో ఎక్కువగా లభిస్తాయి. . ప్రొబయోటిక్స్‌తో డిప్రెషన్, మానసిక ఒత్తిడి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ఆనందంగా ఉండడానికి ప్రొబయోటిక్స్ ఆహారం కీలక పాత్ర పోషిస్తుందని పోషకారహార నిపుణులు అంటున్నారు. ఒత్తిడి తగ్గితే.. చాలా వరకు థైరాయిడ్ కంట్రోల్‌లో ఉంటుంది.

**కుంకుమ పువ్వు..** రాత్రంతా నానబెట్టిన కుంకుమపువ్వు నిద్రలేవగానే తీసుకుంటే థైరాయిడ్ సమస్యలు ఉన్నవారికి.. మూడ్ స్వింగ్స్ కంట్రోల్‌లో ఉంటాయి. ఇది నెలసరి సమయంలో పొత్తికడుపు నొప్పి, పీఎంఎస్ నుంచి ఉపశమనాన్ని ఇస్తుంది. హైపోథైరాయిడ్ కారణంగా చాలా మంది బరువు పెరుగుతారు. కుంకుమ పువ్వు తీసుకుంటే బరువు కంట్రోల్‌లో ఉంటుంది. దీనిలో అమైనో యాసిడ్స్ మెండుగా ఉంటాయి. మీరు పడుకునే ముందు ఒక గ్లాసు కుంకుమపువ్వు పాలు తాగితే మంచిది.. ఇది మీకు కాల్షియం, ప్రోటీన్‌లను అందిస్తుంది.

**అయోడిన్ డైట్..** థైరాయిడ్ పనితీరుకు తగినంత మొత్తంలో అయోడిన్ అవసరం. అయోడిన్ థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తికి సహాయపడుతుంది. ట్రైఅయోడోథైరోనిన్ , థైరాక్సిన్‌థైరాయిడ్ హార్మోన్లలో అయోడిన్ ఉంటుంది. అయోడిన్ లోపం కారణంగా థైరాయిడ్ సమస్యకు దారి తీస్తుంది. మీ ఆహారంలో పాలు, పెరుగు, చీజ్, గుడ్లు, , అయోడైజ్డ్ ఉప్పు, రొయ్యలు వంటి ఆహారం తీసుకోవాలి.

**సెలీనియం** : సెలీనియం ఎక్కువగా ఉండే ఎల్లోఫిన్ ట్యూనా, బీఫ్ లివర్, గుడ్లు మొదలైన వాటిని ఆహారంలో చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. సెలీనియం 4ని శరీరంలోని హార్మోన్లతో సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది.

**అరటిపండు..** రోజూ అరటిపండు తింటే.. థైరాయిడ్ సమస్య కంట్రోల్‌లో ఉంటుంది. అరటిపండులో అయోడిన్ పుష్కలంగా ఉంటుంది. అయోడిన్ శరీరంలో T4ని T3గా యాక్టివ్ చేయడానికి అవసరం.

**ఐరన్..** శరీరంలో ఐరన్ లోపం హిమోగ్లోబిన్ ఉత్పత్తిని ప్రభావితం చేస్తుంది. దీని కారణంగా శరీరంలోని వివిధ హార్మోన్ల స్థాయి పెరగడం, తగ్గడం వంటి సమస్యలు వస్తాయి. థైరాయిడ్ హార్మోన్ T4ని T3గా మార్చడానికి థైరాయిడ్‌కు ఐరన్ అవసరం. మీ డైట్‌లో ఐరన్ పుష్కలంగా ఉండే ఆకుపచ్చ కూరగాయలు, లివర్, అంజీర్, ఖర్జూరం వంటి ఆహారం చేర్చుకోండి.

**చేతి దగ్గర ఇలా చేయండి..** మీకు థైరాయిడ్ సమస్య ఉంటే.. మీ చూపుడు వేలు, బొటనవేలు మధ్య కనెక్టింగ్ పాయింట్ దగ్గర నెమ్మది నొక్కండి. మీ రెండు చేతులపై 20-50 సార్లు రిపీట్ చేయాలి. ప్రతి రోజూ దీన్ని ప్రాక్టిస్ చేస్తే థైరాయిడ్ కంట్రోల్‌లో ఉంటుంది. దీనితో పాటు అనులోమ-విలోమ ప్రాణాయామం, ఉజ్జయి ప్రాణాయామం ప్రాక్టిస్ చేయండి.

**ప్రశాంతంగా నిద్రపోండి..** థైరాయిడ్‌తో బాధపడేవారికి గాఢనిద్ర ఔషధంలా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. మంచి నిద్ర కాలేయాన్ని డీటాక్స్ చేయడంలో సహాయపడుతుంది, ఇది థైరాయిడ్ హార్మోన్లను బ్యాలెన్స్ చేయడంలో సహాయపడుతుంది.

**ఈ ఆహారాలు వద్దు..**

**సోయా ఆహారాలు:** టోఫు, టేంపే, ఎడామామ్. కొన్ని కూరగాయలు: క్యాబేజీ, బ్రోకలీ, కాలే, కాలీఫ్లవర్, పాలకూర. పండ్లు, దుంపలు: చిలగడదుంపలు, కాసావా, పీచెస్, స్ట్రాబెర్రీలు. గింజలు, విత్తనాలు: మిల్లెట్, పైన్ గింజలు, వేరుశెనగ.

# ఎముకలు బలంగా ఉండాలంటే సి విటమిన్లు తీసుకోవాలి



శరీరం ఫిట్ అండ్ స్ట్రాంగ్‌గా ఉండాలంటే ముందు ఎముకలు బలంగా ఉండాలి. బలవర్ధకమైన ఆహార పదార్థాలు తిన్నప్పుడే ఎముకలు పటిష్టంగా, బలంగా ఉంటాయి. మనం తీసుకునే ఆహార పదార్థాల్లో ఉండే కొన్ని విటమిన్లు ఎముకల్ని పటిష్టం చేస్తాయి.

శరీరం ఎదుగుదల, ఆరోగ్యం, ఎముకలు పటిష్టంగా ఉండటం అనేది రోజూ తినే ఆహారాన్ని బట్టి ఉంటుంది. హెల్తీ ఫుడ్స్ అనేవి శరీరాన్ని ఫిట్ అండ్ హెల్తీగా ఉంచుతాయి. దీనికోసం పోషక పదార్థాలు అధికంగా ఉండే పదార్థాలు అంటే బలవర్ధకమైన ఆహారమే ఎక్కువగా తీసుకోవాలి. జంక్ ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్, ఆయిలీ ఫుడ్స్ రుచికరంగా ఉంటాయో కానీ బలవర్ధకం కావు. బలవర్ధకమైన ఆహారమంటే రోజు డైట్‌లో పండ్లు, తాజా కూరగాయలు ఉండేట్టు చూసుకోవాలి. శరీరంలో ఎముకలు బలంగా లేకపోతే వివిధ రకాల సమస్యలు ఏర్పడతాయి. ఎముకలు బలంగా ఉండాలంటే ముఖ్యం గా కావల్సింది కాల్షియం. కొన్ని రకాల విటమిన్లు కూడా ఎముకల్ని పటిష్టంగా మార్చేందుకు దోహదపడతాయి.

విటమిన్ సితో ఎముకలు పటిష్టంగా ఉండటమే కాకుండా ఇమ్యూనిటీ బలోపేతమౌతుంది. అందుకే ఎముకలు బలహీనంగా ఉనప్పుడు విటమిన్ సి తీసుకోవడం మంచి పద్ధతి. దీని కోసం విటమిన్ సి అధికంగా ఉంటే ఉసిరి, బొప్పాయి, ఆరెంజ్, నిమ్మ వంటివి తీసుకోవాలి. ఈ పండ్లు తీసుకోవడం వల్ల ఎముకలు బలంగా మారడమే కాకుండా ఎముకలకు సంబంధించిన సమస్యలు దూరమౌతాయి. విటమిన్ డి లోపముంటే ఎముకలు బలహీనమైపోతాయి.

శరీరంలో విటమిన్ డి లోపముంటే ఎముకల్లో తీవ్రమైన నొప్పి, సమస్యలు ఎదురౌతాయి. సూర్యరశ్మి కిరణాల ద్వారా విటమిన్ డి సమృద్ధిగా లభిస్తుంది.

# డయాబెటిస్‌కు ఆయుర్వేద మెడిసిన్



లైఫ్‌స్టైల్ మార్పులు, చెడు ఆహార అలవాట్లు, ఒత్తిడి, శారీరక శ్రమ లేకపోవడం, నిద్రలేమి కారణంగా దీర్ఘకాలిక వ్యాధులు ఎక్కువవుతున్నాయి. వాటిలో డాయాబెటిస్ ఒకటి. షుగర్ పేషెంట్స్ రక్తంలో చక్కెర స్థాయులు కంట్రోల్ ఉంచుకోకపోతే గుండె సమస్యలు, హైపర్‌టెన్షన్, కిడ్నీ సమస్యలు, కంటి ప్రాబ్లమ్స్, నాడీ వ్యవస్థలో లోపం వంటి తీవ్ర ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. డయాబెటిస్‌ను నియంత్రిచడానికి కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ శాస్త్రవేత్తలు 'BGR-34' అనే అయుర్వేద ఔషధం కనుగొన్నారు. దీర్ఘకాలికంగా డయాబెటిస్‌తో బాధపడేవారికి, అధిక బరువు సమస్య ఉన్నవారికి ఈ మెడిసిన్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుందని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వైద్యుల బృందం వెల్లడించింది. ఈ ఔషధం జీవక్రియను మెరుగుపరచి అధిక బరువు సమస్యను దూరం చేస్తుందని స్పష్టం చేశారు.

దీనికి మూడేళ్ల సమయం పట్టిందని బృందం వెల్లడించింది. కేవలం BGR-34 మెడిసిన్ వాడితే ప్రభావవంతంగా పనిచేస్తుందా? వేరే అలోపతీ మెడిసిన్స్ కాంబినేషన్‌లోనూ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుందా? దాని ప్రభావం ఏ మేరకు ఉంది? అనే అంశాలపై ఈ పరిశోధన జరిగింది. ఈ అధ్యయనం రిజల్ట్స్ చాలా ఆశ్చర్యంగా ఉన్నాయని పరిశోధకులు వెల్లడించారు. కేవలం శరీర బరువు తగ్గించడమే కాకుండా, హార్మోనల్ ప్రొఫైల్‌ను మాడ్యూలేట్ చేసి ఫాస్టింగ్ బ్లడ్ షుగర్‌ను తగ్గించడంలో ప్రభావవంతంగా పని చేస్తుందని గుర్తించారు.

**ట్రిగ్లిజరైడ్ స్థాయిని కూడా తగ్గిస్తుంది..** ఈ ఔషధం హార్మోన్ల ప్రొఫైల్, లిపిడ్ ప్రొఫైల్, ట్రిగ్లిజరైడ్ స్థాయిని కూడా నియంత్రిస్తుందని అధ్యయనంలో గుర్తించారు. లెప్టిన్ మార్క్‌ను కూడా తగ్గిస్తుంది. ట్రెగ్లిజరైడ్, కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే ఆరోగ్యానికి మంచిది కాదు. కంట్రోల్ లిపిడ్ ప్రొఫైల్ గుండె జబ్బులను దూరంగా ఉంచుతుంది. అయితే హార్మోన్ల ప్రొఫైల్‌లో ఆటంకాలు నిద్రకు అంతరాయం కలిగిస్తాయి.

**మూడు నెలల్లో కంట్రోల్‌లో ఉంటుంది..** మూడు నెలల్లో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుందని గుర్తించింది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు డయాబెటిస్ లక్షణాలతో పోరాడతాయని స్పష్టం చేసింది.

ఏ మూలికలతో తయారు చేశారు..

BGR-34 ఆయుర్వేద ఔషధం తయారు చేయడానికి అనేక మూలికలను వినియోగించారు. దీని తయారీలో తిప్పతీగ, విజయ్‌సర్, ధరుహరిదా, మంజిష్ట వంటి మూలికలు వాడారు.

# వైట్ రైస్ బదులుగా రాత్రుళ్లు చపాతీలు తింటున్నారా?



బరువును నియంత్రణలో ఉంచేందుకు, బాడీని ఫిట్‌గా ఉంచుకోవడానికి ఇటీవల చాలామంది రాత్రివేళల్లో వైట్ రైస్‌కు బదులుగా చపాతీలు తింటుంటారు. అయితే బరువును కంట్రోల్‌లో పెట్టుకునేందుకు ఇలా ఉన్నఫలంగా రాత్రి వేళల్లో వైట్ రైస్ మానేయడం మంచిది కాదని డాక్టర్లు అంటున్నారు. డైట్‌లో భాగంగా ఒక పూట మొత్తంగా రైస్ మానేయడం కంటే.. అన్నం తక్కువ తీసుకుని.. ఆ స్థానంలో చపాతీలు తినాలని సూచన.

ఇదిలా ఉంటే.. రాత్రుళ్లు వేడివేడిగా చపాతీలు చేసుకుని తినడం కంటే.. నిల్వ ఉన్న చపాతీలు తింటే ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. అలాగే అప్పటికప్పుడు చేసిన చపాతీల్లో నూనె కంటెంట్ తక్కువగా ఉండేలా చూసుకోవాలని సూచిస్తున్నారు. సాధారణంగా ఎక్కువ సేపు నిల్వ ఉండే ఆహార పదార్థాలలో పోషకాలు అంతమైపోతాయి.

అయితే చపాతీలు, రోటీలు ఎంత ఎక్కువ సేపు నిల్వ ఉంటే ఆరోగ్యానికి అంత మంచిదని డాక్టర్లు తెలిపారు. అందుకే రాత్రిపూట నిల్వ ఉంచిన చపాతీలు తినాలని.. అలా తినడం వల్ల బ్లడ్ ప్రెషర్, అల్సర్స్, గ్యాస్ వంటి కడుపు సంబంధిత రోగాలు దరికి చేరవని వైద్య నిపుణులు అంటున్నారు. మరోవైపు రక్త హీనతతో బాధపడుతున్న వారికి కూడా చపాతీలు తినడం వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందట.

# రోజూ మొబైల్ వాడితే.. బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా..?

ఈ మధ్యకాలంలో ఫేస్‌బుక్‌లో ఒక పోస్ట్ వైరల్ అవుతుంది. రోజు సెల్‌ఫోన్ వాడితే.. బ్రెయిన్ ట్యూమర్ వచ్చే రిస్క్ 40 పెరుగుతుందని ఓ పోస్ట్ పెట్టారు. యాంటీ- రేడియేషన్ గ్యాడ్జెట్స్ అమ్మే ఈఎంఎఫ్ ప్రొటెక్షన్ సంస్థ ఈ పోస్ట్ క్రియేట్ చేసింది..

**బ్రెయిన్ ట్యూమర్ అంటే ఏమిటి..?**

ట్యూమర్ అంటే.. నియంత్రణ లేకుండా, అసాధారణంగా కణాలు పెరిగిపోవటం. ఇవన్నీ ఒక ముద్దలా తయారవుతుతాయి. సాధారణంగా మన శరీరంలో కణాలు ఒక దశకు వచ్చాక చనిపోతాయి. వీటిని భర్తీ చేయడానికి, కొత్త కణాలు పుడతాయి. కొన్నిసార్లు ఈ ప్రక్రియ దెబ్బతింటుంది. పాత, దెబ్బతిన్న సెల్స్ మరణించకపోయినా వాటి స్థానంలో కొత్త కణాలు పుట్టుకొస్తుంటాయి. ఇవే ఒకదగ్గర పోగుపడుతూ చివరికి ట్యూమర్‌లా మారతాయి. బ్రెయిన్‌లోనూ ట్యూమర్ రావచ్చు. దీన్నే బ్రెయిన్ ట్యూమర్ అంటారు. మెదడు కణితులు అక్కడే పుట్టుకురావొచ్చు (ప్రైమరీ). కొన్ని కణితులు ఇతర అవయవాల నుంచి వచ్చి మెదడులో ప్రవేశించవచ్చు (సెకండరీ). వీటినే బ్రెయిన్ మెటాస్టాటిస్ ట్యూమర్లనీ అంటారు. బ్రెయిన్ ట్యూమర్ ఉంటే తలనొప్పితో పాటు వాంతులూ వస్తాయి. వికారం అధికంగా ఉంటుం ది. ఫిట్స్, కాళ్లు, చేతులు బలహీనంగా ఉండటం, చూపు మందగించడంతో పాటు వినికిడి సమస్య కూడా ఏర్పడుతుంది.



**సెల్ ఫోన్ రేడియేషన్, బ్రెయిన్ ట్యూమర్‌కు లింక్ ఉందా..?**

దీనికి కచ్చితమైన ఆధారాలు లేవు. సెల్‌ఫోన్ రేడియేషన్ బహుశా క్యాన్సర్ కారకం అని2011లో ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ వెల్లడించింది. బ్రెయిన్ క్యాన్సర్, సెల్ ఫోన్ వాడకంపై పరిశోధనలు చేయడానికి ఎన్నో సవాళ్లు ఉన్నాయని వర్కింగ్ గ్రూప్ శాస్త్రవేత్తలూ అంటున్నారు. సెల్ ఫోన్ వాడకం, బ్రెయిన్ ట్యూమర్ మధ్య సంబంధం ఉందా, లేదా అనే విషయాన్ని తెలుసుకోవడానికి ఎన్నో అధ్యయనాలు జరిగాయి. వీటిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది.. డానిష్ రీసెర్చ్, కోహెూర్ట్ స్టడీ, మిలియన్ ఉమెన్స్ స్టడీ, ఇంటర్‌ఫోన్ స్టడీస్ గురించి. ఈ అధ్యయనాలలో సెల్ ఫోన్ రేడియేషన్.. బ్రెయిన్ ట్యూమర్‌కు కారణం అవుతాయని ఎలాంటి ఆధారాలు చూపలేకపోయాయి.

సెల్ ఫోన్ రేడియేషన్ మన ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని ఎలాంటి ఆధారాలు చూపలేదు. కొత్తగా గుర్తించిన ఆరోగ్య ప్రమాదాలపై యూరోపియన్ కమీషన్ 2015 నియమించిన శాస్త్రీయ కమిటీ కూడా రేడియోఫ్రీక్వెన్సీ ఎలక్ట్రోమాగ్నెటిక్ రేడియేషన్‌కు ఎఫెక్ట్ అయితే.. బ్రెయిన్ ట్యూమర్ రిస్క్ పెరగదని స్పష్టం చేసింది. సెల్‌ఫోన్ వాడితే.. బ్రెయిన్ ట్యూమర్ రిస్క్ పెరుగుతుందని ఎలాంటి ఆధారాలు లేవని వెల్లడిస్తున్నారు.

# ఏం తింటున్నామని కాదు..ఎలా తింటున్నామన్నదే ముఖ్యం



బరువు పెరగడం వల్ల ఇబ్బంది పడే వారు ప్రతి ఒక్క గింజను లెక్కించి తింటారు. ప్రజలు బరువు తగ్గడం పట్ల చాలా నిమగ్నమై ఉంటారు. వారు ప్రతి ఒక్క బైట్‌లోని క్యాలరీల సంఖ్యను లెక్కిస్తూనే ఉంటారు. ఆహారంలో తక్కువ కేలరీలు తీసుకోవడం వల్ల బరువు తగ్గడం ప్రభావవంతంగా ఉంటుందనేది నిజం, కానీ మీరు తినడం, త్రాగడం మానేయాలని దీని అర్థం కాదు. పోషకాహార నిపుణుడు భక్తి కపూర్ ఇన్‌స్టాగ్రామ్‌లో బరువు పెరగడానికి కేలరీలు కారణమని రాశారు. తక్కువ కేలరీల తీసుకోవడం పరిస్థితిని మరింత క్లిష్టతరం చేస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, వివిధ ఆహారాల వినియోగం ఆకలి, హార్మోన్లపై వేర్వేరు ప్రభావాలను కలిగి ఉంటుంది. అన్ని ఆహారాలలో ఒకే కేలరీలు ఉండవు. నిజం చెప్పాలంటే మీరు కూడా కేలరీలను లెక్కించే బదులు, బరువు తగ్గడానికి కొన్ని ప్రత్యేక పద్ధతులను అనుసరించవచ్చు.

కేలరీలను లెక్కించకుండా కొన్ని సులభమైన పద్ధతులను అనుసరించడం ద్వారా మీరు బరువును తగ్గించుకోవచ్చు. ఈ పద్ధతులు హార్మోన్లను ఆప్టిమైజ్ చేస్తాయి, ఆకలిని అణచివేస్తాయి. జీవక్రియను పెంచుతాయి. నిపుణులు మీరు మీ కేలరీలను పిచ్చిగా పర్యవేక్షించాల్సిన అవసరం లేని మూడు మార్గాలను సూచిస్తున్నారు.

**ప్లేట్‌ను ఇలా సిద్ధం చేయండి:** మీరు బరువును నియంత్రించాలనుకుంటే, ప్లేట్‌లో పూర్తి పోషకాలను చేర్చుకోండి. ప్లేట్‌లో ఒక సర్వింగ్ ప్రొటీన్, ఒక సర్వింగ్ పిండి పదార్థాలు, ఒక సర్వింగ్ కూరగాయలు, తక్కువ ఫ్యాట్ ఉన్న ఆహారంను సిద్ధం చేసుకోండి. ప్లేట్‌లో ఈ పోషకాలన్నీ తింటూ.. మంచి ఆహారం తీసుకుంటే మీ బరువు అదుపులో ఉంటుంది.

**నెమ్మదిగా తినండి.. కడుపు నిండిన వెంటనే ఆపివేయండి:** నిపుణుల అభిప్రాయం ప్రకారం, బరువు తగ్గాలనుకునే వారు ఆహారాన్ని కనీసం 10 సార్లు నమిలి తినాలి. ప్లేట్ నిండుగా ఉంది కాబట్టి మీరు తినాలి అని ఆలోచించడం మానేయండి. కడుపు నిండిన తర్వాత కూడా ఎక్కువ తింటే స్థూలకాయం పెరుగుతుంది.

**సాధారణ మార్పులు చేయండి, బరువు నియంత్రణలో ఉంటుంది:** మీ ఆహారంలో కొన్ని సాధారణ మార్పులు చేయడం ద్వారా, మీరు మీ బరువును సులభంగా నియంత్రించవచ్చు. నిపుణులు సాధారణంగా తీసుకునే కొన్ని ఆహారాలను తక్కువ కేలరీల ఆహారాలుగా మార్చాలని సూచిస్తున్నారు. మీరు చిన్న సెర్వింగ్స్లో ఆహారాన్ని తీసుకుంటారు.

## సత్యనారాయణ స్వామి ఆలయ హుండీ ద్వారా ఆదాయం 1,50,000



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో ప్రసిద్ధి చెందిన సుంకరమెట్ట శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో హుండీ లెక్కింపు జరిగింది. మాఘమాసం మరియు రథసప్తమి తో కలిపి సుమారు మూడు నెలలకు ఒక లక్ష యాభై వేల రెండు వందల రెండు రూపాయలు లభించింది. ఈ కార్యక్రమం లో.. ఆలయ చైర్మన్.. కే ఎం నాయుడు. కార్యనిర్వహణ అధికారి కీర్తి ఆదినారాయణ దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఎం శ్రీధర్ . ధర్మ కర్తలు.. పెంటకోట అప్పలనాయుడు.. తాడి కోటేశ్వరావు. విజ్ఞపు వాసు. నేతల చంద్రకళ.. విద్యా సాగర్ గారు మరియు పిల్లా రాజు. మళ్ల గణేష్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మోడీ రైతు కార్మిక వ్యతిరేక విధానాలపై సిఐటీయు నిరసన




**పరవాడ, (విశాఖ సమాచారమ్):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెచ్చిన నల్ల రైతు చట్టాలు రద్దు కై 13 నెలల సుదీర్ఘ పోరాటం సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు కై దేశ వ్యాప్తంగా నిరసనలకు సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాలు పిలుపు మేరకు గురువారం పరవాడ సినిమా హాల్ జంక్షన్లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి . సత్యనారాయణ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రైతులకు గిట్టు బాటు ధర కల్పిస్తానని, రుణ విముక్తుల్ని చేస్తానని హామీ ఇచ్చి, నేడు రైతులను ఆత్మహత్యలకు పురిగోల్పుతున్నారన్నారు. ఢిల్లీ సరిహద్దుల్లో రైతులపై తుపాకులు, భాష్ప వాయువు లతో దాడులు చేయిస్తున్నారన్నారు. ఈ నేపధ్యంలో 540 రైతు సంఘాల ఆధ్వర్యంలో నేడు ఢిల్లీ లో భారీ ఎత్తున సభ జరుగుతుందని. రైతులకు ద్రోహం చేసిన బీజేపీ ని రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పల్లి అప్పారావు, ఎస్ చిన్నారావు, ఎం గోవిందు, జి ప్రసాద్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా ఉత్సాహంగా బహుమతి ప్రదానం



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వాజీ ఛానల్ నిర్వహించిన హౌసీ విజేతలకు బహుమతి ప్రదానోత్సవం గురువారం ఉదయం ఉల్లాసంగా ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరైన యువ వ్యాపారవేత్తలు కరుణాకర్, పెంటపాటి విజయ్‌లు విజేతలకు బహుమతులు అందచేసి మాట్లాడుతూ వాజీ చానల్ పారదర్శకమైన వార్తలతో పాటు, గత 30 ఏళ్లుగా హౌసీ వంటి వినోదాత్మక కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. .ఈ సందర్భంగా విజేతలు తమ ఆనందాన్ని పంచుకోవడంతో పాటు వాజీ చానల్ కార్యక్రమాలతో గల అనుబంధాన్ని వివరించారు.

## పరిశ్రమలు, హొటళ్ళు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, సినిమా థియేటర్లు , ఎత్తయిన భవనాలలో ఫైర్ సేఫ్టీ తప్పనిసరి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోగల అన్ని వాణిజ్య సముదాయాలు, పరిశ్రమలు, హొటళ్ళు, ఆసుపత్రులు, సినిమా థియేటర్లు, విద్యాసంస్థలు, కళ్యాణ మండపాలు, కన్వెన్షన్ సెంటర్లు, బహుళ అంతస్తుల అపార్టుమెంట్లు, తదితర ఎత్తయిన భవనాలులో ఫైర్ సేఫ్టీ, అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా నిర్వహించాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, విశాఖ నగరంలో బహుళ అంతస్తుల భవనాలు, హొటళ్ళు, ఆసుపత్రులు, వాణిజ్య సముదాయాలు, వర్తక భవనాలు, విద్యా సంస్థలు, కళ్యాణ మండపాలు, కన్వెన్షన్ సెంటర్లు, సినిమా థియేటర్లు, పరిశ్రమలు, ఎత్తయిన అపార్టుమెంట్లు అధికమవుతున్న కారణంగా ప్రజల ఆరోగ్యం, రక్షణ, భద్రత దృష్ట్యా తప్పని సరిగా ఆయా సంస్థలలో ఫైర్ సేఫ్టీ నిర్వహణ, అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. అగ్నిమాపక పరికరాలను నిర్వహించడానికి సంబంధిత సంస్థలలో సిబ్బందికి తగిన శిక్షణను కల్పించి ఉండాలన్నారు. అలాగే రాష్ట్ర అగ్నిమాపక శాఖ లేదా GVMC యొక్క అగ్నిమాపక నిరోధక విభాగం నుండి NOC కలిగి ఉండాలని, ప్రతి 3 నెలలకోసారి మాక్ డ్రిల్స్ తప్పకుండా విధిగా నిర్వహించాలని కమిషనర్ తెలిపారు.

ఈ విషయమై, 2024 మార్చి 14 నుండి నవంబర్ వరకు GVMC పరిధిలోగల అన్ని స్టార్ హొటళ్ళు, బహుళ అంతస్తుల భవనాలు, ఆసుపత్రులు, వాణిజ్య సంస్థలు, వర్తక భవనాలు, విద్యా సంస్థలు, కళ్యాణ మండపాలు, కన్వెన్షన్ సెంటర్లు, సినిమా థియేటర్లు, పరిశ్రమలు, ఎత్తయిన అపార్టుమెంట్లులో ఫైర్ సేఫ్టీ తనిఖీలు నిర్వహిస్తామన్నారు. సంబంధిత సంస్థలలో ఫైర్ సేఫ్టీ నిర్వహణ లేనియెడల నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగునని కమిషనర్ తెలిపారు. ఫైర్ సేఫ్టీ నిర్వహణను ఏర్పాటు చేసుకోదలచినవారు సంబంధిత వివరాల కొరకు జీవీఎంసీ రీజనల్ ఫైర్ ఆఫీసర్ వై.హనుమంతురావును 9989961135 ఫోను ద్వారా సంప్రదించవచ్చని కమిషనర్ తెలిపారు.

కావున సంబంధిత సంస్థలు నగరంలో అగ్ని ప్రమాదాలు సంభవించకుండా, ఫైర్ సేఫ్టీ నిర్వహణపై నిర్లక్ష్యం వహించకుండా.. ప్రజల రక్షణ, బాధ్యత, నగర అభివృద్ధి దృష్ట్యా తప్పనిసరిగా ఫైర్ సేఫ్టీ నిర్వహణను ఏర్పాటు చేసుకోవాలని కమిషనర్ తెలిపారు.

# 5,546 మందికి ఈబిసి నేస్తం



**విజయనగరం:** జిల్లాలో ఆర్థికంగా వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన 5,546 మందికి మహిళలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి గురువారం రూ.831.90 లక్షలను విడుదల చేశారు. నంద్యాల జిల్లా బనగానపల్లెలో జరిగిన ఈ కార్యక్రమంలో, ముఖ్యమంత్రి జగన్ మోహన రెడ్డి బటన్ నొక్కి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేశారు. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేసిన అనంతరం కలెక్టర్ నాగలక్ష్మి లబ్ధిదారులకు ఈ మొత్తానికి సంభందించిన చెక్కును అందజేశారు.

రెడ్డి, కమ్మ, క్షత్రియ, బ్రాహ్మణ, వెలమ ఇతర ఓసి కులాలకు చెందిన 45-60 సంవత్సరాల పేద మహిళల ఆర్థికాభివృద్ధికి, సాధికారతకు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం కింద ఏటా రూ.15 వేల ఆర్థిక సాయాన్ని అందిస్తోంది. దీనికింద 2021-22 సంవత్సరంలో 4,972 మందికి రూ.745.80 లక్షలు, 2022-23 లో 5,738 మందికి రూ.860.70 లక్షలు అందజేశారు. ఈ ఏడాదికి గాను గురువారం 5,546 మందికి రూ.831.90 లక్షలను విడుదల చేశారు. దీనిలో ఎస్.కోట నియోజకవర్గం లో 725 మందికి రూ.108.75 లక్షలు, గజపతినగరం లో 702 మందికి రూ .105.30 లక్షలు, విజయనగరంలో 1540 మందికి రూ.231 లక్షలు, చీపురుపల్లి లో 853 మందికి రూ.127.95 లక్షలు, రాజాంలో 449 మందికి రూ.67.35 లక్షలు, బొబ్బిలిలో 673 మందికి రూ. 100.95 లక్షలు, నెల్లిమర్లలో 505 మందికి 75.75 లక్షలు, సాలూరు నియోజకవర్గంలో 99 మందికి రూ. 14.85 లక్షలను జమ చేశారు. కలెక్టరేట్లో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీతో బాటు, జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం ఈడి పెంటోజీరావు, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కరరావు, కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పిఠాపురం కాలనీ రోడ్లో తోపుడు బండ్లు తొలగింపుపై చిరు వ్యాపారులు ఆందోళన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గురువారం జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది జేసీబీతో తోపుడు బండ్లు తొలిగించే ప్రయత్నం చేయగా వారు అడ్డుకున్నారు.తమ పై నుంచి ఎక్కించి బళ్ళు తీసుకోండని జేసిబి ముందు బైటాయించారు. వార్డు వైసీపీ నేత పీతల గోవింద్ సంఘటన స్థలానికి చేరుకుని జీవీఎంసీ సిబ్బందిని నిలదీశారు. వార్డు జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ స్పందనలో ఫిర్యాదు చేయగా చర్యలు తీసుకుంటున్నామని తెలపగా చిరు వ్యాపారులు మూర్తి యాదవ్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టిఫిన్ బళ్ళులో మద్యం, గుట్కా అమ్మకాలు చేస్తున్నారని మూర్తి యాదవ్ ఇచ్చిన ఫిర్యాదు పై మండిపడ్డారు. ఆయనే గంజాయి అమ్మమంటున్నరని అందుకు ఒప్పుకోకపోవడంతో బళ్ళు తొలగిస్తున్నారనీ ఆరోపించారు. మంగాపురం కాలనీ, శివాజీ పార్కు రోడ్డులో వ్యాపారాలు చేస్తున్న ఆయన అనుచరులు దుకాణాలు తొలగించిన తరువాత మా బళ్ళు తొలగించాలని డిమాండ్ చేశారు. కళాభారతి రోడ్డులో పెద్ద వ్యాపార దారులు వద్ద మామూళ్లు తీసుకుని మమ్మల్ని తొలగిస్తున్నారని ఆరోపించారు. నెలవారీ మామూళ్లు కావాలంటే మేము కూడా ఇస్తానని చెప్పారు. మా పై దౌర్జన్యం చేస్తే కుటుంబాలతో కలిసి ఆత్మ హత్య చేసుకోవడం తప్ప వేరే దారి లేదని బెదిరించారు. అయితే మూర్తి యాదవ్ చర్యలుపై వార్డు ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం 3 గంటలు వ్యాపారాలు చేసుకుంటున్న తోపుడు బండ్లుతో కార్పొరేటర్ కు వచ్చే ఇబ్బంది ఏంటని ప్రశ్నిస్తున్నారు.

## నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న మంత్రి అమర్నాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గాజువాక సమన్వయకర్త గా నియమితులైన సందర్భంగా అనకాపల్లి శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాధ్ నూకాంబికా అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ఈఓ, సహాయ కమీషనర్ బండారు ప్రసాద్, ఆలయ ధర్మకర్తలు బుద్ధ నర్సింగరాజు, పీలా లక్ష్మి శ్రీనివాసరావు, ఆడారి ఉమా శ్రీనివాసరావు, కొండూరు రవీంద్రనాథ్, గొల్లవిల్లి నర్సింగరావు, పాము అనురాధ సన్నిబాబు, కంటపల్లి శోభారాణి వెంకటరావు, మల్లవరపు ఈశ్వర్రావు, అర్చకులు యనమండ్ర శ్రీనివాసు లు మంగళ వాయిద్యాలు, పూర్ణకుంభం తో స్వాగతం పలికి, పూజలు చేయించారు. ఆలయ మర్యాదలతో ఆశీర్వాదం, అమ్మవారి ప్రసాదం అందించారు. అనంతరం మంత్రి అమర్ నాధ్ అభ్యర్థన మేరకు మ్యాచింగ్ గ్రాంట్ తో కలిపి విడుదలైన కోటి అరవై లక్షల రూపాయిలతో భక్తుల అవసరార్థం నిర్మించబోయే క్యూ- కాంప్లెక్స్ మండపం కి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మాలధారణ ఆశ్రమం వారు ఏర్పాటు చేసిన నమూనా దేవాలయం ని సందర్శించారు. అమ్మవారి నూతన దేవాలయం నిర్మాణాన్ని పరిశీలించి సత్వరమే పనులు పూర్తి చేసి భక్తులకు త్వరగా మూలవిరాట్ దర్శనం అందించాలని పాలకమండలి ని, ఈఓ కు సూచించారు. ఏప్రిల్ 7,8,9 తేదీలలో నిర్వహించే అమ్మవారి జాతర, కొత్త అమావాస్య, ఉగాది ఉత్సవాలకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా భారీ ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, 80 వార్డ్ ఇంచార్జి కొణతాల భాస్కర్, 83 వ వార్డ్ ఇంచార్జి జాజుల రమేష్, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, కశింకోట ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, గౌరీ పిఎసిఎస్ అధ్యక్షులు విల్లూరి శివ సూరి, శ్రీ సత్యనారాయణస్వామి దేవస్థానం చైర్మన్ కే యం. నాయుడు,వైసీపీ నాయకులు దొండ రాంబాబు,మలసాల కిషోర్, పెద్దిశెట్టి గోవింద్,దాడీ నారాయణరావు, వేగి త్రినాధ్,ఉగ్గిన అప్పారావు,డా. బొడ్డేడ లక్ష్మీనర్సింహారావు , మునూరు శ్రీను, రాయవరపు జోగిరాజు, కాండ్రేగుల రాము, కొణతాల రాంకీ,కొణతాల కృష్ణంరాజు,కర్రి రుద్రినాయుడు, కొణతాల శ్యాం,వాసుపల్లి తాతియ్యలు, వియ్యపు భూలోక నాయుడు కారుకుండి కన్నబాబు,రాపేటి అప్పలనాయుడు, ఎల్లపు గాంధీ,పిళ్ళా నరసింహరాజు, కొణతాల రాజేష్,దొడ్డి లక్ష్మి,కనుబుడ్డి శంకరావు, దండా జ్ఞానదీప్, కోన ఉమా, డొంక సత్తిబాబు, మేడిశెట్టి గణేష్, పేరూరి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా స్వామివారి స్వర్ణ పుష్పార్చన



**సింహాచలం, (విశాఖ సమాచారమ్):** ఎస్ శ్రీనివాస మూర్తి గురువారం ఆలయ వైదిక సిబ్బంది ఆధ్వర్యంలో శాస్త్రోక్త ముగా శ్రీ స్వామివారికి 108 బంగారు సంపెంగలతో అత్యంత వైభవంగా స్వర్ణపుష్పార్చన, జరిపించినట్లు ఆలయకార్య నిర్వహణ అధికారి శ్రీనివాసమూర్తి తెలియజేశారు.

గురువారం, ఉదయం స్వామివారికి స్వర్ణపుష్పార్చనలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణపుష్పార్చణ అత్యంత వైభవంగా, సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధిష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణపుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

## శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ అమ్మవారిని దర్శించుకున్న డిప్యూటీ సిఎం



**మాడుగుల, (విశాఖ సమాచారమ్):** వి.మాడుగుల గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ మరిడి మాంబ అమ్మవారి తీర్థ మహోత్సవము వేడుకకు డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు హాజరై అమ్మవారికి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ వారు మంత్రిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 26వార్డులో జీవీఎంసీ పార్క్ ప్రారంభోత్సవం చేసిన కె.కె రాజు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ ఉత్తర నియోజకవర్గం 26వార్డు చాకలి పేట సంకువానిపాలెంలో లి16లక్షల 30వేలు రూపాయల వ్యయంతో నిర్మించిన జీవీఎంసీ పార్క్ 26వార్డ్ ఇంచార్జ్ పీలా వెంకటలక్ష్మి గారి ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్యే అభ్యర్థి లిశ్రీ కె.కె రాజు గారులి పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో బొడ్డేటి కిరణ్, రేవతి రావు, శేషు, రవిబాబు,పాండవ శ్రీను,పి. రాము, అమ్మాజీ, నవాబ్, వై. చిన్న,రమాదేవి, సుశీల, గౌశ్య, గుణ,మరియు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## "జాతీయ పార్టీలకూ ప్రాకిన తాయిలాల పంపకాలు"



తాయిలాలాతే ,తాయిలాలు. తాయిలాల్తో ఓటరుకి గేలాలు.

నిన్నటి వరకూ ప్రాంతీయ పార్టీలకే పరిమితమైన పథకాల తాయిలాలు, నేడు జాతీయ పార్టీల వరకు విస్తరించడం విచారకరం.

అందునా మహిళా ఓటరుని ఆకట్టుకోవడం పైనే వారి ద్రుష్టి. లక్ష రూపాయలు ఎవడి సొత్తు.

దేశాభి వృద్ధి కన్నా పార్టీ అభివృద్దే మిన్న కొన్ని పార్టీల తీరు.

పరిశ్రమల స్థాపన, ఉపాధి కల్పన, వైద్యం, విద్య, వ్యవసాయానికి సాయం వీటి జోలికి పోని నేటి రాజకీయ పార్టీలు.

దేశం తిరోగమనానికి వెతికే అడ్డ దారులు తప్ప, పురోగమనం గురించి ద్రుష్టి సారించని ప్రబుద్ధులు.

అన్ని పార్టీలు అధికారం కోసం అర్రులు చాస్తూ పరుగులు, పొరులేమనుకున్నా, పర్వాలేదు, అన్న చందాన.

తాయిలాలతో తాంబూలాలు, చీరల పంపిణీ, గ్రామాల్లోనే కాదు నేడు పట్టణాలలో కూడా ప్రత్యక్షం.

హత విధీ! ఓటరుకి కావలిసినది తాత్కాలిక ప్రయోజనం కోసం ప్రాకులాట, విచక్షణా పరిజ్ఞానం లేక, రాజకీయ ప్రలోభాలకు గురికాక తప్పని ఓటరు పరిస్థితి.

నేటి యువత చేతిలోనే దేశ భవిత ఉంది.

నేడు యువత లేని గృహం లేదు.

యువత వారి గృహం లోని వారికి ఓటు విలువ గురించి చైతన్య పరచాలి. తాయిలాలకు ఆకర్షితులు కాకుండా చూసి, వారి తరం కోసం, రాబోయే తరాల కోసం, వారి బాధ్యతగా భావించి ముందుకు సాగాలి. లేనిచో విజ్ఞత గల ఓటరు నోటా వైపే మరలు తాడు.

# ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన భరత్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 84 వ వార్డులో కొట్నీ 8 నుండి 12 వరకు గల సచివాలయాల పరిధిలో అర్హులైన నిరుపేదలకు పట్టాలు పంపిణీ గురువారం జరిగింది. సుమారు 500 మందికి పట్టాలు మలసాల భరత కుమార్ చేతుల మీదగా పంపిణీ చేశారు, అలాగే కొట్నీవీధిలో 30 మంది మహిళలను వైఎస్ఆర్ పార్టీలోకి కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. పేదవారి సొంతింటి కల నెరవేర్చిన ప్రభుత్వం జగన్ అన్న ప్రభుత్వమేనని అన్నారు, రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపిస్తే నిరుద్యోగులు అందరికీ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. 84వ వార్డు ఇంచార్జ్ కోరుకొండ రాఘవ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైకాపా యువజన విభాగ అధ్యక్షుడు జాజుల రమేష్ వాణిజ్య విభాగం అధ్యక్షుడు కడిమిశెట్టిసతీష . మాధురి నాయుడు. అప్పి కొండ రవిశంకర్. కోరుకొండ అప్పలసూరి. కోరుకొండ రమేష్,కోరుకొండ కన్న ,పిల్లల శివ అప్పారావు, పైడిరాజు, కేశిరెడ్డి ప్రసాద్, పాల్గొన్నారు.

# తెలుగుదేశం కూటమిని చూసి వైసిపి మంత్రులకు మతి భ్రమించింది



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం, జనసేన, బిజెపి పొత్తు ధర్మాన్ని చూసి వైసిపి మంత్రులు,మాజీ మంత్రులు, సజ్జల,విజయసాయిరెడ్డి లాంటి వారు ఓర్వలేకనే మతిభ్రమించి మాట్లాడుతున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. బాలినేని శ్రీనివాస్ రెడ్డి పిచ్చివాగుడు వాగుతున్నాడని ప్రకాశం జిల్లా బాధ్యతలు అప్పజెప్పగానే నిన్న మొన్నటి వరకు పోటీ చేయనని పార్టీ కార్యకర్తగానే ఉంటానని ప్రగల్బాలు పలికిన బాలినేని శ్రీనివాస్ రెడ్డి జగన్ రెడ్డి మెప్పుకోసం పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీపై అవాకులు చవాకులు పేలుతూ పొత్తును ఎలా విడగొట్టాలని దురాలోచనతో చిచ్చు పెట్టేందుకు ప్రయత్నాలు చేసినప్పటికీ మరో దారి లేక కొడాలి నాని మిథున్ రెడ్డి జగన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు తెలుగుదేశం ప్రభుత్వం వస్తే ఆగిపోతాయని ప్రచార చేయడం చూస్తే రానున్న ఎన్నికల్లో వైసిపి ఓటమిని ఒప్పుకున్నట్లేనని విమర్శించారు. గత తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమ కార్యక్రమాలు బీసీ ఎస్సీ ఎస్టీ కులాల వారికి ఇచ్చే సంక్షేమ పథకాలను రద్దుచేసి వారి ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీసిన వ్యక్తులు సంక్షేమ పథకాల కోసం మాట్లాడే నైతిక హక్కు లేదని వెంకటరావు మండిపడ్డారు. నోబుల్ టీచర్స్ గౌరవాధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ మాట్లాడుతూ జగన్ రెడ్డి విధ్వంస పాలన వల్ల 20 సంవత్సరాలు వెనక్కి వెళ్ళిపోయిందని ప్రతి రంగం పతనం అయిందని ఇప్పుడు వైసీపీ నాయకులు, ఎమ్మెల్యేలు, మంత్రులు,దోచుకుని జేబులు నింపుకోవడమే తప్ప అభివృద్ధి గురించి పట్టించుకునే నాధుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. కాపులను విచ్ఛిన్నం చేయడానికి ముద్రగడ హరి రామ జోగయ్య నిజస్వరూపం ఇప్పుడే బయట పడిందని కాపు యువత మహిళలు అర్థం చేసుకొని కూటమికి మద్దతు ప్రకటించడంతో వారికి మింగుడు పడటం లేదని సత్యనారాయణ ఎద్దేవా చేశారు.

జగన్ రెడ్డి భజన బృందం మహాకూటమిపై విషం చిమ్మాలని ప్రయత్నాలు చేసినప్పటికీ వైసీపీతో ఎవరు పొత్తు పెట్టుకోవడానికి ముందుకు రాకపోవడంతో కళ్ళు తాగిన కోతి లాగా కుప్పి గెంతులు వేస్తున్నారని రాష్ట్ర భవిష్యత్తు కోసం తెలుగుదేశం గతంలో ఎన్డీఏ భాగస్వాముగా ఉందని, పాతికేళ్ల కిందటే అందులో కీలక భాగస్వామిగా పని చేసిందని టిడిపి హయంలో కేంద్రం నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా వెంకయ్య నాయుడు సహకారంతో 15 లక్షల టిట్కోగృహాలను మంజూరు చేసి వాటిని నిర్మించి పేదలకు కేటాయించడం జరిగిందని వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటికి రంగులు మార్చారు తప్ప మౌలిక సదుపాయాలు కనీసం మంచినీరు రోడ్లు కాలువలు నిర్మాణం చేపట్టని అసమర్థ ప్రభుత్వం అన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ నేతలు కార్యకర్తలు కలిసి పని చేయాలని కూటమి అభ్యర్థుల విజయానికి కృషిచేసి పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని గెలిపించుకోవాలని పార్టీ శ్రేణులకు వెంకటరావు సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. పార్టీ నాయకులు పెంటకోట వెంకటరమణ పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ నేతలతో కొణతాల భేటీ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): 84, వ వార్డ్ తెలుగుదేశం పార్టీ నేతలతో మాజీమంత్రి అనకాపల్లి టిడిపి జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ గురువారం బేటి అయ్యారు. నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ గోవింద సత్యనారాయణ నివాసంలో ఈ భేటీ జరిగింది ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో తీసుకోవలసిన నిర్ణయాలపై చర్చించారు గ్రామస్థాయిలో బూత్ కమిటీలను కార్యకర్తలను అప్రమత్తం చేయాలని కోరారు మూడు పార్టీల నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసేలా తగిన చొరవ తీసుకోవాలని టిడిపి నాయకులను కోరారు ఎన్నికల్లో గెలుపు ఖాయం. చంద్రబాబు ముఖ్యమంత్రి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావటం ఖాయమని చెప్పారు. విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీలా గోవింద సత్యనారాయణ మాధంశెట్టి నీలబాబు, సురేంద్ర శిరసపల్లి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ 11 ఆవిర్భావ దినోత్సవం



నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా జాయింట్ సెక్రెటరీ కురందాసు అప్పలరాజు ఆధ్వర్యంలో నాలుగు మండలాల నుంచి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చరు వక్తలు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నిర్ణయాలకు కట్టుబడి అందరూ పనిచేయాలని జనసేన బిజెపి తెలుగుదేశం ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి అధికారం వచ్చేందుకు ఎమ్మెల్యే అభ్యర్థులు ను గెలిపించాలని ప్రతి కార్యకర్త కృషి చేయాలని అప్పలరాజు అన్నారు ముఖ్య అతిధులుగా జిల్లా సెక్రటరీ అకేటి గోవిందరావు పాము గణేష్ ఎలమంచిలి చంద్రరావు జోగారావు యేసు బంగారి రాజు తులసి రావు గోవిందు పీక్కిస్వామి గబ్బర్ సింగ్ నేదురు అప్పలరాజు మహేష్ కురందాసు రమణ అల్లు శివ కొల్లు గోవిందు కొల్నాటి అప్పారావు దమ్ము రాజు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల పింఛన్ రూ.6 వేలకు పెంచాలి



అరకులోయ, (విశాఖ సమాచారమ్): వికలాంగుల పింఛన్ ను రూ.6 వేలకు పెంచాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్.పి.ఆర్.డి) రాష్ట్ర అధ్యక్షులు కోడూరు అప్పలనాయుడు డిమాండ్ చేశారు.

వికలాంగుల అంశాలను రాజకీయ పార్టీలు వారి మ్యానిఫెస్టోల్లో పెట్టాలని కోరారు. ఎన్పిఆర్డి అరకు నియోజకవర్గం సమావేశం స్థానిక గిరిజన సంఘం భవనంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 25 లక్షల మంది వికలాంగులు కష్టాల్లో ఉన్నారని, వికలాంగుల చట్టం 2016 అమలు కాకపోవడంతో భద్రత కరువైందని, సంక్షేమ పథకాల్లోనూ పాలకులు కోతపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ వివక్షత కొనసాగుతోందని తెలిపారు. ఇటువంటి తరుణంలో అన్ని విధాలా ఆదరవుగా నిలిచే వారికే ఎన్నికల్లో వికలాంగుల మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగుల చట్టాన్ని, పథకాలను నిర్వీర్యం చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రస్తుతం ఇస్తున్న రూ.3000 పింఛనును రూ.6000కు పెంచాలని డిమాండ్ చేశారు. వికలాంగుల చట్టం 2016ను పటిష్టంగా అమలు జరపాలని కోరారు. అర్హులందరికీ ఎటువంటి నియమ నిబంధనలూ పెట్టకుండా మోటారు వాహనాలు, ఇతర ఉపకరణాలు అందజేయాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల బస్సు సర్వీసుల్లో వికలాంగులు ఉచితంగా ప్రయాణించేలా చర్యలు చేపట్టాలని, బడ్జెట్లో ఐదు శాతం నిధులు కేటాయించాలని కోరారు. వికలాంగుల కార్పొరేషన్ ద్వారా పూర్తి సబ్సిడీతో రూ.పది లక్షల రుణం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల వివాహ ప్రోత్సాహకాన్ని రూ.ఐదు లక్షలకు పెంచాలని కోరారు. వైసిపి హయాంలో పెండింగ్లో ఉన్న ప్రోత్సాహక మొత్తాలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి వికలాంగునికి/ వికలాంగురాలికి వివాహంతో సంబంధం లేకుండా అంత్యోదయ కార్డు ఇచ్చి 35 కిలోల బియ్యం పంపిణీ చేయాలని, ఇతర నిత్యావసరాలను, ఏడాదికి ఆరు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇవ్వాలని కోరారు. ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇస్తున్న ఇళ్లు, ఇళ్ల స్థలాల్లో ఐదు శాతం రిజర్వేషన్ను విధిగా అమలు చేయాలని, నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్లు కల్పించాలని, ప్రతి వికలాంగుని కుటుంబానికీ 250 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలని కోరారు. సంఘం అరకు ప్రాంత నాయకులు పి. బాలకృష్ణ మాట్లాడుతూ పాలకులు వికలాంగుల సంక్షేమాన్ని విస్మరించడం శోచనీయమన్నారు. తక్షణమే అన్ని రాజకీయ పార్టీలూ వికలాంగుల డిమాండ్లపై స్పందించి మ్యానిఫెస్టోల్లో పొందుపరచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం నాయకులు వెంకటరావు, కేశవ్, తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ డ్రైవర్ ల పై అధికారుల వేధింపులు ఆపాలని నిరసన



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ పబ్లిక్ హెల్త్, ఇంజనీరింగ్ సెక్షన్ డ్రైవర్లను కించపరుస్తూ అసభ్య పదజాలంతో దుర్భాష లాడిన డ్రైవర్ ల ను వేధింపులకు గురి చేస్తున్న జీవీఎంసీ అధికారులు పై తక్షణమే చర్యలు తీసుకోవాలని అనకాపల్లి జోన్ పర్మినెంట్, అవుట్ సోర్సింగ్ డ్రైవర్స్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక జీవీఎంసీ అనకాపల్లి జోన్ కార్యాలయం వద్ద డ్రైవర్ లు తమ వాహనాలు 1గంట సేపు నిలుపుదల చేసి నిరసన తెలిపారు.వీరికి ఎంసీవి ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటియుసి అనకాపల్లిజోన్ గౌరవ అధ్యక్షులు కోన లక్ష్మణమద్దతూ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ జీవీఎంసీ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అధికారులు సాయిబాబా, ఎస్.ఇ.కృష్ణారావులు జీవీఎంసీలో వాహనాలు గత మూడు మాసాలుగా రిపేర్ చేయమంటే చేయకుండా రెగ్యులర్ మరియు ఔట్సోర్సింగ్ డ్రైవర్ల నుఇబ్బంది పెట్టడమే కాకుండా అసభ్యకర పదజాలంతో దూషిస్తున్నారని అన్నారు. సాయిబాబా మరియు సూపరింటెండెంట్ ఇంజనీర్ కృష్ణారావు వ్యవహారం తీరు పై కార్మికులు ప్రశ్నించి తే మాకు ఎదురు ప్రశ్న వేస్తారా మీకు ఉద్యోగం లేకుండాచేస్తాను ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ బెదిరింపులు చేస్తూన్నారు.వాహనాలు మరమ్మతులు చేయకుండా డ్రైవర్లు ను రోజు వారి డ్యూటీ వెళ్లకుండా మానసింగా యిబ్బందులు పెట్టుతున్న అధికారులు పై ఇప్పటి కైన జీవీఎంసీ ప్రధాన కమిషనర్ వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని లేకుంటే జీవీఎంసీ పరిధిలో ఉన్న అన్ని కార్యాలయం వద్ద ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు, కార్యక్రమం లో పర్మినెంట్,అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ డ్రైవర్స్ నాయకులు ఆకుల ప్రసాద్, గంజి నూకరాజు, కె ప్రకాష్, ఈశ్వరరావు, బాషా, బొత్స ఆదినారాయణ, శ్రీను,సింగంపల్లి శ్రీను, జె వెంకటేష్, రమణ, ఏడిద మహేష్, దొర, వాసు, కుందూరు అబ్బాస్, అప్పలస్వామి నాయుడు,ఎన్ శంకర్, మాణిక్యం, ప్రాతుడు, డి.అప్పారావు, పాల్గొన్నారు.

# తొలి తెలుగు కవియిత్రి మొల్లమాంబకు ఘన నివాళులర్పించిన జిల్లా ఎస్పీ మురళీకృష్ణ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తొలి తెలుగు కవియిత్రి, రామాయణ మహా గ్రంథ తెలుగు అనువాదకురాలు, స్త్రీల పట్ల సమాజంలో ఉన్న వివక్షను చేదించుకొని వెలుగు చూసిన నారీమణి కవయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ కె.వి. మురళీకృష్ణ , పోలీస్ అధికారులు బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కవియిత్రి మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ 16వ శతాబ్దంలో స్త్రీలు, అణగారిన కులాల పట్ల సమాజంలో ఉన్న వివక్షను ఛేదించుకొని వెలుగు చూసిన నారీమణి మరియు తెలుగు మొదటి కవయిత్రి మొల్ల తన కవితా కళతో అందరికి ఆదర్శంగా నిలిచిందని, ఆమె జీవించిన కాలంలో వర్ణ దురహంకారన్నీ ఎదుర్కొని తనని తాను నిరూపించుకున్న సాహసి అని, స్త్రీలు వంటింటికే పరిమితం అనే ఆ రోజుల్లో తన రచనలతో సామాజిక స్పృహ కొరకు పాటు పడిందని, ఎక్కడ స్త్రీలకు అన్యాయం జరిగినా అక్కడ వారి కోసం ధైర్యంగా పోరాడరని, మూఢ నమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం కొరకు పలురకాలుగా కృషి చేసారని ఆమె చివరి శ్వాస వరకు తన రచనలతో సమాజ అభ్యుదయం కొరకు పాటుపడిందని కొనియాడారు.

తెలుగు సాహితీ సరస్వతికి మొల్ల అందించిన "మొల్ల రామాయణము" కంఠాభరణం వంటిదని, కవితను పరిమితితో అల్లగల ప్రతిభాశాలి ఆమె తన సరళ రమణీయమైన రచనా శైలి వలన సంస్కృతంలో ఉన్న వాల్మీకి రామాయణాన్ని తెలుగులోకి అనువదించిందని ఆమె "మొల్ల రామాయణం" విద్యాలయాలలో పాఠ్యాంశం అయ్యిందని పేర్కొన్నారు. కవయిత్రి మొల్లను ఆదర్శంగా తీసుకొని ఆమె ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, ఇన్స్పెక్టర్ లు లక్ష్మణ మూర్తి, చంద్రశేఖర్, అప్పలనాయుడు, కె.కుమారస్వామి, ఎస్సైలు రఘువర్మ, శ్రీనివాస్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు వినూత్న పరికరం టచ్ చేస్తే షాక్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): డైట్ కళాశాల విద్రార్థినులు ఆడవారి భద్రతకు ఒక వినూత్న పరికరాన్ని తయారు చేశారు ఈ పరికరంతో తో ఆకతాయిల పని పట్టవచ్చని ఈ.సి.ఈ విభాగాధిపతి డాక్టర్ పి.పూర్ణ ప్రియ తెలిపారు.ప్రొజెక్ట్ గైడ్ ఎం.హేమలత, ప్రొజెక్ట్ ఇంజనీర్ బి.శేషగిరి రావు, వై.నీహారిక, పి.హేమలత, బి. ఓం సాయి వాసంతి.విద్యార్థులు తెలిపారు. అపద సమయాలలో పరికరానికి అమర్చిన బటన్ నొక్కితే ఆకతాయిలకు చిన్న షాక్ కు గురి అవుతారు అని, ఏమి జరిగిందో తెలుసుకునే లోపే మహిళలు ఆకతాయిల నుండి తప్పించు కావచ్చని ప్రొజెక్ట్ ఇంజనీర్ బి.శేషగిరి రావు తెలిపారు.కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ సమాజం లో మహిళలకు భద్రత కరువైందని ఇటువంటి పరికరం మహిళలకు ఎంతగానో ఉపగపడుతుందని కొనియాడారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంఠ రావు,డీన్ అకాడమిక్ డాక్టర్ కె.పార్వతి.విద్యార్థులను అభినందించారు.

ఈ పరికరం తయారు చేయడానికి వాడిన పరికరాలు.ఫ్రీక్వెన్సీ ట్రాన్స్ఫర్మర్ స్పార్క్ గ్యాప్ కెపాసిటర్ఆన్ అండ్ అఫ్ స్విచ్ ఫ్రీక్వెన్సీ ట్రాన్సిస్టర్. రీఛార్జుబుల్ బ్యాటరీ వాడినట్లు విద్యార్థినులు తెలిపారు. ఈ పరికరం తయారు చేయడానికి కేవలం 350 రూపాయలు ఖర్చు చేసినట్లు ప్రొజెక్ట్ ఇంజనీర్ బి. శేషగిరి రావు తెలిపారు.

# ఎన్నికల నియమ నిబంధనలపై రాజకీయపార్టీలకు అవగాహన వుండాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు ఎన్నికల నియమ నింబంధనలపై క్షుణ్ణమైన అవగాహన వుండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి చెప్పారు. బుధవారం కలెక్టరు కార్యాలయంలో వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులతో ఎన్నికల ప్రక్రియ ముందస్తు ఏర్పాట్లపై సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. కలెక్టరు మాట్లాడుతూ నోటిఫికేషన్ వచ్చినప్పటి నుండి ఎన్నికల నియమావళి అమలు లోనికి వస్తుందన్నారు. అప్పటినుండి నియమావలి ప్రకారం నడుచుకోవలసి వుంటుందన్నారు. అభ్యర్థులకు, పార్టీలకు అవగాహనా సమావేశాలు వుంటాయని చెప్పారు. శాసన సభకు పోటీచేసే వారు రూ.10వేలు, లోక్ సభకు పోటీచేసేవారు రూ25 వేలు డిపాజిట్ చెల్లించాలన్నారు. ఎస్.సి., ఎస్.టి.ల అభ్యర్థులు 50 శాతం చెల్లిస్తే చాలని తెలిపారు. అఫడవిట్ తయారీ విధానం, అవసరమైన ధృవ పత్రాలు, బలపరిచే అభ్యర్ధులు, వారికి సంబంధించిన పత్రాలు, మొలైనవన్నీ తెలియజేయడం జరుగుతుందన్నారు. అప్పటి నుండి ప్రతీ కార్యక్రమం వీడియోగ్రఫీ తీస్తారన్నారు. సభలు, సమావేశాలకు అనుమతులు తీసుకోవాలని, ఎన్నికల ఖర్చు లెక్కిస్తామని స్పష్టం చేశారు. ఓట్ల జాబితా సవరణలో భాగంగా, ఈ వారంలో వచ్చిన దరఖాస్తులు, ఫిర్యాదులు, తొలగింపులు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అభ్యర్థుల ఖర్చులకు సంబంధించి పాటించాల్సిన నియమ నిబంధనలను ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు. ఖర్చులకు సంబంధించిన అంశాలను వివరించారు. మార్కెట్లో ఉన్న ధరల ఆధారంగానే ఉపయోగించిన వాటి ధరలను నిర్ణయించడం జరిగుతదుందన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల సూపరింటెండెంట్ డి.రామ్మూర్తి, ఎస్.ఏ. తులసీరామ్, రాజకీయ పార్టీల ప్రతినిధులు బొలిశెట్టి శ్రీనివాసరావు (టిడిపి), డి.సంతోష్ (కాంగ్రెస్) శ్రీనివాస్ (సిపియం)తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలో హరిపురంలో గల నియోజకవర్గ జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో గురువారం నాడు జనసేన పార్టీ 11 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా ఆ పార్టీ ఉత్తరాంధ్ర పార్టీ వ్యవహారాల ముఖ్య ప్రతినిధి సుందరపు సతీష్ కుమార్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ శ్రేణులకు స్వీట్లు పంచుతూ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం మండల మాజీ జడ్పీటిసి సభ్యులు జనపరెడ్డి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మోటూరు శ్రీ వేణి, రాంబిల్లి మండల పార్టీ అధ్యక్షులు పప్పల నూకన్న దొర, మండల ప్రధాన కార్యదర్శి చోడపల్లి ప్రసాద్, జిల్లా సంయుక్త కార్యదర్శి చొప్పా శ్రీను, ఆడారి సత్యనారాయణ, రుత్తల కనకారావు, లాలం తాతారావు, పార్టీ ఇతర ముఖ్య నాయకులు జనసైనికులు, వీర మహిళలు అధికంగా పాల్గొన్నారు.

# ఎంజి మోటార్ ఇండియా ఇవి పోర్ట్ఫోలియో మరింత బలోపేతం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఎంజి మోటార్ ఇండియా తన ఇవి పోర్ట్ ఫోలియోను మరింత బలోపేతం చేస్తూ, ఆశ్చర్యపరిచే విలువ ప్రమేయాల ద్వారాఎంజిఇవిలను మరింతగా అందుబాటులోకి తెస్తున్నట్టు ఈరోజు ప్రకటించింది.ఈ కార్ల తయారీ కంపెనీ తన ప్రధాన ఉత్పత్తి అయిన ఇవిల్లో క్రొత్త రూపాంతరం అయిన ఎక్సైట్ ప్రొ ఎంజిజెడ్ఎస్‌ను, డ్యూయల్ పేన్ పనోరమిక్ స్కై రూఫ్ తో,రూ.19.98 లక్షల ఆకర్షణీయమైన ధరకు అందుబాటులోకి తెస్తోంది.ఇంకా,ఎంజి మోటార్ ఇండియా-ఫాస్ట్ ఛార్జింగ్‌లిఅవకాశంతోఎక్సైట్, ఎక్స్క్లూసివ్ అనే రెండు కొత్త రూపాంతరాల్లో ఎంజి కామెట్ నుఅందుబాటులోకి తెస్తోంది.స్మార్ట్ ఇవి-ఎంజి కామెట్ శ్రేణి రూ.6.98 లక్షల నుంచి ప్రారంభమవుతుంది.

భవిష్యత్తు అవసరాలకు తగిన విధంగా రూపొందించిన ఎంజిజెడ్ఎస్ఇవి-ఆకర్షణీయమైన ఆన్ రోడ్ రూపాన్ని,డ్రైవింగ్ సౌలభ్యాన్ని, విశాలమైన, విలాసవంతమైన ఇంటీరియర్ ను అందిస్తుంది. ఇదిఎగ్జిక్యూటివ్, ఎక్సైట్ ప్రొ, ఎక్స్క్లూసివ్ ప్లస్,ఇంకా ఎసెన్స్ లలో,రూ.18.98 లక్షల(ఎక్స్-షోరూం) ఆకర్షణీయమైన ప్రారంభధరతో అందుబాటులోకి వచ్చింది.ఇది మా ఇవి ఔత్సాహికులకు చాలా ఆకర్షణీయమైన ధర అవుతుంది.

# నూతనోత్సాహంతో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): నియోజకవర్గ కేంద్రమైన యలమంచిలి మున్సిపాలిటీ రైల్వే స్టేషన్ రోడ్ లో గల పార్టీ కార్యాలయంలో గురువారం నాడు నూతనోత్సాహంతో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు.తొలుత ముఖ్య అతిధిగా హాజరైన జనసేన పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల ముఖ్య ప్రతినిధి సుందరపు సతీష్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం కేక్ కట్ చేసి పేదలకు చీరలు పంపిణీ చేశారు.బీజేపీ-టీడీపీ- జనసేన పొత్తులో భాగంగా యలమంచిలి నియోజకవర్గ సీటు సుందరపు విజయ్ కుమార్ కు కేటాయించారన్న సమాచారంతో బుధవారం వరకు సాధారణంగా కనబడిన పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం నాడు పార్టీ కార్యాలయంలో నూతనోత్సాహంతో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుందరపు సతీష్ మాట్లాడుతూ మూడు పార్టీలు పొత్తులో టికెట్టు రావడం అనేది సాధారణమైన విషయం కాదని, జాతీయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఎన్నో సర్వేలు నిర్వహించిన అనంతరం జాతీయ ,రాష్ట్ర పార్టీల అధ్యక్షులు నిర్ణయించిన అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ కాబట్టి పార్టీ ఆవిర్భావం నుంచి అధికారంలో లేకపోయినా నియోజకవర్గ ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేశారని,అలాంటి వ్యక్తికి నియోజకవర్గ ప్రజలంతా తమ ఓటు విజయ్ కుమార్ కు వేసి శాసన సభ్యులుగా అధికారం ఇవ్వగలిగితే మరెన్నో సేవా కార్యక్రమలాతో పాటుగా , ప్రజలకు ఉపయోగపడే అనేక కార్యక్రమాలు చేపడతారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ, గ్రామీణ పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాసరావు, అన్నం బాబ్జీ,జిల్లా జాయింట్ సెక్రటరీ కొఠారు నరేష్,సీనియర్ నాయకులు గుర్రాల శేఖర్, మాజీ సర్పంచ్ లవుడు లోవరాజు,వీర మహిళ సుందరపు సత్యవతి, జనసైనికులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజన చట్టాలను పరిరక్షించే వాళ్ళనే ఎన్నుకోండి



పాడేరు, (విశాఖ సమాచారమ్): 11 వ సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా పాడేరు జనసేనపార్టీ ఇన్చార్జ్ పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవం వివిధ మండల ,జిల్లా నాయకులు,జనసైనికులు, వీరమహిళలు తో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా పాత్రికేయ మిత్రులతో సమావేశమయ్యారు ఈ సందర్భంగా గంగులయ్య గారు మాట్లాడుతూ పాడేరు జనసేనపార్టీ నాయకులు, వీరమహిళలు, జనసైనికులు అందరూ ఒకే మాట మీద ఉన్నామని పొత్తుల్లో భాగంగా మా పార్టీ అధినేత నిర్ణయమే మాకు ఆమోదయోగ్యమని అందుకు అందరూ కట్టుబడి ఉన్నామన్నారు.అలాగే నియోజక వర్గంలో జనసేనపార్టీ బలోపేతం చేశామని గిరిజన ప్రజలు జనసేనపార్టీ ని ఆదరిస్తున్నారన్నారు ఇప్పటికి గ్రామాల్లో పొత్తుల అంశం ప్రస్తావిస్తూ టికెట్ మీకే వస్తే బాగుంటుందని ప్రజలే స్వచ్ఛందంగా చెప్తున్నారన్నారు.గిరిజన ప్రజలకు ఈ సందర్భంలో ఒక విన్నపం చేస్తున్నామని ఓట్ల కోసం గ్రామాలకు వచ్చే పార్టీ నాయకులకు జీవోనెం3, బోయవాల్మీకి వివాదాస్పద అంశం,పేసా1/70 చట్టం, ఎర్రవరం పవర్ ప్రాజెక్టు అంశాలపై లిఖితపూర్వకంగా రాత ప్రతులు రాయించుకోవలన్నారు ఎందుకంటే మళ్ళీ వైసీపీ ప్రజాప్రతినిధులాగా మోసం చేయరని గ్యారెంటీ లేదన్నారు.అసలైన నాయకత్వం ఎంచుకునేందుకు గిరిజన ప్రజలు దూరదృష్టితో ఆలోచన చేయాలన్నారు.పొత్తుల్లో భాగంగా ఉమ్మడి అభ్యర్థిగా ఎవరికిచ్చిన మా అధిష్టానం నిర్ణయం మా అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆలోచన విధానంతో ముందుకు సాగుతామన్నారు.ఈ ఆవిర్భావ దినోత్సవ సభలో జిల్లా కిట్లంగి పద్మ,కార్యదర్శి ఉల్లి సీతారామ్,అధికార ప్రతినిధి దివ్యలత,పాడేరు మండల అధ్యక్షులు నందోలి మురళీకృష్ణ,మసాడి భీమన్న, బుజ్జిబాబు, లక్ష్మణ్,జిల్లా కార్యవర్గం నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

# రైతు పండిస్తున్న పంటలకు మద్దతు ధరల చట్టం చేయాలి



నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం లో కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతులు చేసిన పోరాటం సందర్భంగా వ్రాత పూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ, రైతు సంఘాల సంయుక్త కమిటీ, కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు నక్కపల్లిలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు మాట్లాడుతూ రైతు శ్రేయోభిలాషి, రైతు కమిషన్ చైర్మన్ ఎం.ఎస్.స్వామినాథన్ సిఫార్సులు మేరకు రైతులు పండిస్తున్న పంటలకు గిట్టుబాటు కొరకు మద్దతు ధరలు చట్టం చేయాలని, అరవై సంవత్సరాలు నిండిన రైతులకు నెలకు ఆరువేల రూపాయలు పింఛను ఇవ్వాలని, రైతు రుణాలు మాఫీ చేయాలి, రైతు రుణ విమోచన చట్టం చేయాలని కోరారు, దేశ రైతాంగానికి నష్టం కలిగించే 2020 విద్యుత్ సవరచట్టం రద్దు చేయాలని కోరారు.రైతుల వ్యవసాయ మోటార్లు కు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసే ప్రతిపాదనను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు.

ఉపాధి హామీకి నిధులు కేటాయింపులు పెంచాలి 200 రోజులు పనిదినాలు, రోజుకు 600 రూపాయలు వేతనాలు పెంచాలని కోరారు.పేదలు సాగు లో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు కార్మిక లకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం ఇరవై ఆరువేల రూపాయలు వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.మహేష్ బాబు జి.రమణ, జి.సోమేశ్వరరావు భూలోక, అప్పారావు కాశీ, లోవరాజు నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 3664 మందికి రూ.5కోట్ల 49 లక్షల 60 వేలు ఈబీసీ నేస్తం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలోవై.ఎస్.ఆర్. ఇ.బి.సి. నేస్తం కింద 3వ విడతలో జిల్లాలో 3664 మంది ఓబిసి మహిళా లబ్దిదారుల ఖాతాల్లోకి రూ. 5కోట్ల 49లక్షల 60వేలు ప్రభుత్వం విడుదల చేసిందని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. 3వ విడత ఇ.బి.సి. నేస్తం కింద రాష్ట్రలో రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమలతో పాటు ఇతర ఓసి సామాజిక వర్గాలకు చెందిన అర్హులైన 4,19,583 మంది పేద అక్కచెల్లెమ్మలకు రూ.629.37 కోట్ల ఆర్థిక సహాయాన్ని లబ్దిదారుల ఖాతాల్లోకి జమచేసే బృహత్తర కార్యక్రమాన్ని గురువారం నంద్యాల జిల్లా బనగానపల్లి నుంచి విశాఖ సమాచారం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని అనకాపల్లి కలెక్టరు కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి ప్రత్యక్ష ప్రసారం ద్వారా జిల్లా కలెక్టరుతో పాటు అధికారులు, లబ్దిదారులు తిలకించారు. అనంతరం జిల్లాలోని లబ్దిదారులకు నమూనా మెగా చెక్కును జిల్లా కలెక్టర్ అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మూడు విడతల్లో రూ.15 వేల వంతున వెరశి రూ.45 వేలు ఆర్థిక సహాయం అందించడంలో భాగంగా వై.ఎస్.ఆర్. ఇ.బి.సి. నేస్తం పథకం ఓబిసి సామాజిక వర్గానికి చెందిన 45 ఏళ్ల నుంచి 60ఏళ్ల వరకు గల పేద మహిళలకు రూ.15వేలు చొప్పున మూడవ విడత నిధులు నేడు విడుదల చేయడం జరిగిందని చెప్పారు. పెందుర్తి నియోజకవర్గంలో 270 మంది లబ్దిదార్లకు రూ.40.50 లక్షలు, పాయకరావుపేట నియోజకవర్గంలో 930మంది లబ్దిదార్లకు రూ.139.50 లక్షలు, నర్సీపట్నం నియోజకవర్గంలో 436మంది లబ్దిదార్లకు రూ.65.40 లక్షలు, అనకాపల్లి నియోజకవర్గంలో 700 మంది లబ్దిదార్లకు రూ.105 లక్షలు, చోడవరం నియోజకవర్గంలో 504 మంది లబ్దిదార్లకు రూ.75.60 లక్షలు, ఎలమంచిలి నియోజకవర్గంలో 412 మంది లబ్దిదార్లకు రూ.61.80 లక్షలు, మాడుగుల నియోజకవర్గంలో 412 మంది లబ్దిదార్లకు రూ.61.80 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ. పి.డి. శచీదేవి, గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేకాధికారి మంజులవాణి, బి.సి.కార్పొరేషన్ ఎ.ఈ.ఓ. రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 4,19,583 మంది అక్కచెల్లెమ్మలకు రూ. 629.37కోట్ల ఆర్థిక సాయం



పాడేరు, (విశాఖ సమాచారమ్): మేనిఫెస్టోలో చెప్పిన 98.44 శాతం హామీలు నెరవేర్చడంతో పాటు. మేనిఫెస్టోలో చెప్పకపోయినా ప్రతి పేద అక్కచెల్లెమ్మకు మంచి జరగాలని, వారి కుటుంబాలు బాగుండాలని, వారికి తోడుగా ఉండాలని జగనన్న ప్రభుత్వం అందిస్తున్న కానుక ఇబిసి నేస్తం అని ముఖ్య మంత్రి అన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ విధానంలో గురువారం నంద్యాల జిల్లా బనగానపల్లెలో బటన్ నొక్కి బ్యాంకు ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ సునీత మాట్లాడుతూ ఇబిసి నేస్తం" పథకం ద్వారా 2021-22 నుండి ఆర్థికంగా వెనుకబడిన కులములకు చెందిన ఈ.బి.సి. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి SC/ST/BC/కాపు/మైనారిటీ కమ్యూనిటీలు మినహా ఇతర ఇబిసిలకు చెందిన 45 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళల జీవన ప్రమాణాలను మెరుగే ఈ పథకం ఉద్దేశ్యం అన్నారు. మొదటి విడతలో 21 మంది లబ్దిదారులకు రూ.3.15 లక్షలు, రెండవ విడతలో 618 మంది లబ్దిదారులకు రూ.92.70 లక్షలు, ప్రస్తుతం మూడవ విడతలో రూ.576 లబ్దిదారులకు రూ.86.40 లక్షలు లబ్ది చేకూర్చడం జరిగిందన్నారు. ఇందులో ఆర్య వైశ్య కార్పోరేషన్ నుండి 108 మంది లబ్దిదారులకు రూ.16.20 లక్షలు, బ్రాహ్మిన్ కార్పోరేషన్ నుండి 35 మంది లబ్దిదారులకు రూ.5.25 లక్షలు, ఇబిసి కార్పోరేషన్ నుండి 13 మంది లబ్దిదారులకు రూ.1.95 లక్షలు, కమ్మ కార్పోరేషన్ నుండి 317 మంది లబ్దిదారులకు రూ.47.55 లక్షలు, క్షత్రియ కార్పోరేషన్ నుండి 35 మంది లబ్దిదారులకు రూ.5.25 లక్షలు, రెడ్డి కార్పోరేషన్ నుండి 68 మంది లబ్దిదారులకు రూ.10.20 లక్షలు మొత్తం కలిపి 576 మంది లబ్దిదారులకు రూ.86.40 లక్షలు మంజూరు చేసి లబ్దిదారుల ఖాతాలకు డిబిటి ద్వారా జమ చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత లబ్దిదారులకు నమూనా చెక్కును పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ ప్రాజెక్ట్ అధికారి వి. మురళి, బిసి కార్పొరేషన్ ఎ.ఇ.ఓ. కే. శంకర్ రావు స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, లబ్దిదారులు పాల్గొన్నారు.



కేంద్ర ఎన్నికల సంఘం నూతన ఎన్నికల కమిషనర్లుగా ఎంపికైన సుఖ్ బీర్ సంధూ, జ్ఞానేశ్ కుమార్

# ఎన్నికల షెడ్యూల్ వెలువడిన రోజు నుండే మోడల్ కోడ్ అమలు



విజయనగరం: ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన రోజు నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని విజయనగరం నియోజకవర్గం ఆర్.ఓ మరియు జేసీ కె.కార్తీక్ తెలిపారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం విజయనగరం నియోజకవర్గ స్థాయి ఎన్నికల అధికారులు సిబ్బందికి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఎన్నికల విధులు, మోడల్ కోడ్ తదితర అంశాల పై ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలను క్షున్నంగా చదువుకోవాలని తెలిపారు. ఎం సి సి బృందాలు ఎన్నికల ఫిర్యాదుల పై తక్షణ నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. ప్రతి రోజు ఎం సి సి అమలు పై నివేదికలను పంపవలసి ఉంటుందని అన్నారు. స్టాటిక్ సర్వేలన్స్ బృందాలు ఇతర ఎన్నికల సిబ్బంది ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల విధులు మాత్రమే నిర్వహించాలని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో ఏ ఈ ఆర్ ఓ లు రత్నం, విజయలక్ష్మి, మున్సిపల్ కమీషనర్ మల్లయ్య నాయుడు నియోజక వర్గానికి కేటాయించిన ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆఫ్ లైన్ విధానంలో యధావిధిగా నిత్యావసర సరుకులు తీసుకోండి



పాడేరు, (విశాఖ సమాచారమ్): ఆన్ లైన్ విధానంలో నిత్యావసర సరుకులు పొందలేని జిల్లాలో 256 రేషన్ షాపుల పరిధిలో గల ప్రజలు నేటి నుండి ఆఫ్ లైన్ విధానంలో నిత్యావసర సరుకులు పొందవచ్చని సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట్ ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 1వ తేదీ నుండి అల్లూరి సీతారామరాజు జిల్లాలోని 256 రేషన్ షాపులను ఆఫ్లైన్ విధానం నుండి ఆన్లైన్ విధానమునకు మార్చబడిన విషయం విదితమే. ఆఫ్లైన్ విధానములో సిగ్నల్ కొరత, గ్రామాలలో నెట్వర్క్ సమస్యతో ఈ పాస్ యంత్రము సక్రమముగా పనిచేయక నిత్యవసర సరకుల పంపిణీలో జాప్యము జరుగుతున్నందున పలు ఫిర్యాదులు అందిన నేపధ్యంలో జిల్లా కలెక్టర్ విజయ సునీత, జేసి భావన వశిష్ట్ ఉన్నతాధికారులతో చర్చించి ఆన్లైన్ విధానం నుండి ఆఫ్ లైన్ విధానంలోకి మార్పించడానికి చేసిన కృషి ఫలించింది. వారిద్దరి చొరవ కారణంగా ప్రభుత్వం తిరిగి ఆన్ లైన్ షాపులను ఆఫ్ లైన్ లోకి మార్చడం జరిగిందని జేసి వివరించారు.

మార్చి 13 వ తేదీ సాయంత్రం నుండి ఆఫ్ లైన్ విధానంలోకి తిరిగి మార్చినందున ఇప్పటి వరకు సరకులు పొందని కార్డు దారులు సంబంధిత ఎం.డి.యూ ఆపరేటర్ నుండి యధావిధిగా వారికి కేటాయించబడిన నిత్యావసర సరుకులు ఆఫ్ లైన్ విదానములో పొందవచ్చునని జిల్లా జాయింట్ సూచించారు.

ఈ సందర్భంగా నిత్యావసర సరుకుల పంపిణీని వేగవంతం చేసి ఈ నెల 17వ తేదీ లోగా తమ పరిధిలో ఉన్న కార్డు దారులందరూ సత్వరమే సరుకులు పొందే విధముగా తగు చర్యలు తీసుకోవాలని మండల తహసిల్దార్లను జేసి ఆదేశించారు.

# ఈసీ నిబంధనల మేరకు స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు చేయాలని వివిధ విభాగాల అధికారులను జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున ఆదేశించారు. ఎలాంటి భద్రతాపరమైన లోపాలు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, ప్రతి కేంద్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించుకొని సంబంధిత ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనర్ డా.ఎ. రవిశంకర్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, డీఆర్వో కె. మోహన్ కుమార్, ఇతర అధికారులతో కలిసి ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలోని పలు భవనాలను గురువారం ఆయన పరిశీలించారు. పోలీసు, రెవెన్యూ, ఏయూ ఇంజనీరింగ్ కళాశాల అధికారులతో పలు అంశాలపై చర్చించారు. నోటిఫికేషన్ వచ్చిన అనంతరం ఏయే అవసరాలకు ఎన్ని భవనాలు కావాలో పూర్తి వివరాలతో నివేదిక ఇస్తామని దానికనుగుణంగా భవనాలను కేటాయించాల్సి ఉంటుందని ఏయూ అధికారులకు కలెక్టర్ చెప్పారు. స్ట్రాంగ్ రూంలకు, కౌంటింగ్ కేంద్రాల నిమిత్తం అనుకూలమైన భవనాలను గుర్తించిన ఆయన అక్కడ చేపట్టాల్సిన చర్యల గురించి రెవెన్యూ అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. వాహనాల రాకపోకలు, ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ తదితర సమయాల్లో ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఆయనతో పాటు జాయింట్ పోలీస్ కమిషనర్ కె. ఫకీరప్ప, డీసీపీ మణికంఠ, ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర రెడ్డి, ఏఆర్వోలు అఖిల, శేషశైలజ, మూర్తి, లక్ష్మారెడ్డి, ఏఈఆర్వోలు, ఇతర అధికారులు ఉన్నారు.

# స్టీల్ ప్లాంట్ సభకు సి ఎం రేవంత్ రెడ్డి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈనెల 16 న స్టీల్ ప్లాంట్ లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నాముఅని సిడబ్ల్యూసి సభ్యులు గిడుగు రుద్రరాజు వెల్లడించారు. ఆయన గురువారం విశాఖ పౌర గ్రంథాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు.

ఈ బహిరంగ సభకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు అని తెలిపారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను కాంగ్రెస్ పూర్తిగా వ్యతిరేకిస్తుంది. స్టీల్ ప్లాంట్ కోసం 32 మంది ప్రాణ త్యాగాలు చేసారు అని గుర్తు చేశారు. ప్రధాని మోదీ ఆదాని, అంబానీల కోసం దేశాన్ని ధారాదత్తం చేస్తున్నారు.

ఏపీలో 175 అసెంబ్లీ నియోజక వర్గాలకు, 25 పార్లమెంటు నియోజక వర్గలకు 1,350 దరఖాస్తులు వచ్చాయి అని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులతో రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు షర్మిల ఇప్పటికే మాట్లాడారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీ ఏ పి అభ్యర్థులను ప్రకటిస్తాము. చాలా మంది ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీతో టచ్ లో ఉన్నారు. వివేకానంద రెడ్డి కుటుంబం కాంగ్రెస్ పార్టీలోకి వస్తారంటే స్వాగతిస్తాం అన్నారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ విశాఖ జిల్లా అధ్యక్షుడు గొంప గోవింద రాజు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రామారావు, మూల వెంకట్ రావు, ఎల్. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జిల్లాలో 8,302 మందికి వైఎస్సార్ ఈబీసీ నేస్తం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైఎస్సార్ ఈబీసీ నేస్తం పథకం కింద జిల్లాలోని 8,302 మంది అగ్రవర్ణాలకు చెందిన పేద మహిళల ఖాతాల్లో రూ.12.45 కోట్లను జమ చేసినట్లు జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ తెలిపారు.

వైఎస్సార్ ఈబీసీ నేస్తం మూడవ విడత నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గురువారం నంద్యాల జిల్లా బనగానపల్లె నుంచి మీట నొక్కి ఒక్కొక్కరికి రూ.15,000 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా రూ.629.37 కోట్లను విడుదల చేశారు.

స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా స్థాయి కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, బి.సి.కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.ప్రసాద్, ఇతర అధికారులు వర్చ్యువల్ విధానంలో భాగస్వామ్యమయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రసంగం అనంతరం విశాఖపట్టణం జిల్లాలోని అర్హులైన 8,302 మందికి రూ.12,45,30,000/-ల విలువ గల మెగా చెక్కును జాయింట్ కలెక్టర్ లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వైఎస్సార్ ఈబీసీ నేస్తం పథకం ద్వారా జిల్లాలోని 45 నుండి 60 ఏళ్లలోపు ఉన్న రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమలతో పాటు ఇతర ఓసీ వర్గాలకు చెందిన పేద మహిళలకు ఏటా రూ.15వేలు చొప్పున 3 ఏళ్లలో మొత్తం రూ.3,406.65 లక్షల ఆర్థిక సాయం అందించినట్లు చెప్పారు. ఈ ఆర్థిక సాయంతో పేద మహిళలు వ్యాపారాలు చేసుకుని వారి కాళ్ల మీద వారు నిలబడాలని ఆకాంక్షించారు.

# రెండో రోజూ కొనసాగిన డయల్ యువర్ కలెక్టర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఓటర్ల సమస్యలను తెలుసుకొని తక్షణ పరిష్కారం చూపే నిమిత్తం విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున తలపెట్టిన డయల్ యువర్ కలెక్టర్ - ఓటర్ హెల్ప్ లైన్ కార్యక్రమం రెండో రోజు కూడా విజయవంతంగా సాగింది. గురువారం కలెక్టరేట్ కాంప్లెక్సులోని ఎన్.ఐ.సి. కేంద్రంలో నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి ఫోన్ ఇన్ ద్వారా జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 27 మంది ఓటర్లు వివిధ సమస్యలపై అధికారులకు విన్నవించుకున్నారు. 26 మంది ఓటరు నమోదు, ఎపిక్ కార్డు పొందుట, చిరునామా మార్పు, పోలింగ్ స్టేషన్ వివరాలు తెలుసుకొనుట, ఆన్లైన్ లో ఓటు కనిపించడం లేదని , పోలింగ్ కేంద్రం మార్పు తదితర అంశాలపై ఫోన్లు చేయగా ఒకరు మాత్రం ఉపాధి కోరుతూ ఫోన్ చేశారు. ప్రజల నుంచి జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, కలెక్టరేట్ ఏవో బీఎస్ దేవ్ ప్రసాద్ ఫోన్లు స్వీకరించారు. వారి చెప్పిన సమస్యలను సావధానంగా విని నమోదు చేసుకున్నారు. ఆయా వివరాలను జిల్లా కలెక్టర్ దృష్టిలో పెట్టారు. పూర్తిస్థాయి విచారణ జరిపి స్థానిక రెవెన్యూ అధికారులు, ఎలక్షన్ సిబ్బంది సహకారంతో ప్రజల నుంచి వచ్చిన వినతులకు సకాలంలో నాణ్యమైన పరిష్కారం చూపాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ విభాగం అధికారులు పాల్గన్నారు.

**నేడూ కొనసాగనున్న డయల్ యువర్ కలెక్టర్**

జిల్లా కలెక్టరేట్లో నిర్వహిస్తున్న డయల్ యువర్ కలెక్టర్ - ఓటరు హెల్ప్ లైన్ కార్యక్రమం శుక్రవారం కూడా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున తెలిపారు. 0891 - 2590100 ఫోన్ నంబర్ ద్వారా మధ్యాహ్నం 12.30 నుంచి 1.30 గంటల మధ్యలో ప్రజలు సంప్రదించవచ్చని ఓటు నమోదు, చిరునామా మార్పు తదితర అంశాలపై సమస్యలు తెలపవచ్చని సూచించారు.

# 16న జాతీయ లోక్ అదాలత్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలోని అన్ని న్యాయ స్థానాల్లో మార్చి 16వ తేదీన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జరగనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎం.వి.శేషమ్మ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని న్యాయ స్థానాల్లో పెండింగ్ కేసులు, సివిల్, చెక్ బౌన్స్, బ్యాంకింగ్, మోటార్ ప్రమాదాల నష్ట పరిహారాల కేసులు, సెక్షన్ 138 నెగోషియబుల్ ఇనస్ట్రుమెంట్ చట్టం కేసులు, ఆర్థిక లావాదేవీలు, భూ వ్యవహారాలకు సంబంధించిన కేసులు, కుటుంబ తగాదాలు, కార్మిక, పారిశ్రామిక వివాద కేసులు లోక్ అదాలత్ లో పరిష్కారానికి వస్తాయని పేర్కొన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఇతర వివరాలకు జిల్లా కోర్టు ప్రాంగణంలో గల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో లేదా 0891 - 2560414, 2575046 నంబర్లలో, మెయిల్ vskpdlsa@yahoo.com, dlsa.vsp@gmail.com లను సంప్రదించవచ్చని ఆమె ప్రకటనలో వివరించారు.

# వేసవిలో చలివేంద్రాలను, షెల్టర్లను ఏర్పాటు చేయండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వేసవి దృష్ట్యా నగరంలో చలివేంద్రాలను, సేద దీరేందుకు షెల్టర్ లను ఏర్పాటు చేయాలని జివిఎంసి అదనపు కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో జీవీఎంసీ ఉన్నతాధికారులు, జోన్ల కమిషనర్లు, ఇతర అధికారులు, పలు స్వచ్ఛంద సంస్థలతో చలివేంద్రాలు, నీడ కోసం షెల్టర్లు ఏర్పాటుపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ వాతావరణ కేంద్రం హెచ్చరిక ప్రకారం ఈ ఏడాది వేసవికాలంలో ఉష్ణోగ్రత గత ఏడాది కంటే అధికంగా ఉంటుందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థమై, ఆరోగ్య సంరక్షణకు వేసవి తాపానికి నగరంలో చలివేంద్రాలను, షెల్టర్లను ఏర్పాటు చేయాలని, నేషనల్ హైవే లో ప్రతి మూడు కిలోమీటర్లకు, ప్రధాన రహదారులలో ప్రతి కిలోమీటర్ కు చలివేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, బస్ స్టాప్ లు, సంతలు, రైతు బజార్లు, పార్కుల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అలాగే ప్రతి చలివేంద్రం వద్ద పాదచార్లు కూర్చొని సేద తీరేందుకు నీడతోపాటు కుర్చీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

అలాగే స్వచ్ఛంద సంస్థలు, నివాస సంక్షేమ సంఘాలు, మొదలైన వారు స్వచ్ఛందంగా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని వారితో జోన్ల కమిషనర్లు సమన్వయం చేసుకొని వారికి కావలసిన సహకారం అందించాలని, వారి చలివేంద్రాలకు ఓఆర్ఎస్ , మజ్జిగ ప్యాకెట్లు అందించాలని ఆదేశించారు. పార్కుల లోపల, బయట కూడా చలివేంద్రాలు ఏర్పాటు చేసేలా చూడాలని నివాసిత సంక్షేమ సంఘ సభ్యులతో చర్చలు జరిపి తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. రానున్న ఎన్నికల దృష్ట్యా చలివేంద్రాల వద్ద ఎటువంటి రాజకీయ ప్రకటనలు, ఫోటోలు, పార్టీ గుర్తులు ఉండరాదని ఆదేశించారు. జోనల్ కమిషనర్లు అన్ని స్వచ్ఛంద సంస్థలతో సమన్వయం చేసుకొని ప్రతి జోన్ లో ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి రెండు పూటలా విధుల్లో నోడల్ అధికారులు నియమించాలని ఆదేశించారు. వేసవి దృష్ట్యా ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు, బాలింతలు, అనారోగ్యంతో ఉన్నవారు జాగ్రత్తలు పాటించాలని, బయటికి వెళ్ళవలసి వస్తే తాగునీరు, గొడుగు, చేతి తువ్వాలు లాంటివి తీసుకుని వెళ్లాలని ప్రజలకు అవగాహన పరచాలన్నారు .

అలాగే పక్షులు, జంతువులను రక్షించేందుకు నీటి తొట్టెలు ఏర్పాటు చేయాలని అందుకు ప్రతి ఇంటిపైన వీధులలో నీరు ఉండేలా ఏర్పాటు చేసి, దోమలు వృద్ధి చెందకుండా ప్రతిరోజు ఆ నీటి తొట్టిలోని నీటిని మార్చాలని ప్రజలకు సూచించాలని తెలిపారు. వేసవి తాపానికి ప్రజలు గురు కాకుండా వాలంటీర్లు సచివాలయ స్థాయిలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.

ఈ విషయమై జోనల్ స్థాయిలో అందరు అధికారులు, స్వతంత్ర సంస్థలు నివాసి సంక్షేమ సంఘాలు యానిమల్ వెల్ఫేర్ బృందాలతో చర్చించి, సమన్వయంతో జోనల్ కమిషనర్లు ఒక ప్రత్యేకమైన ప్రణాళికను చేపట్టి నివేదిక సమర్పించాలని అదనపు కమిషనర్ ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, డిడిహెచ్ ఎం.దామోదరరావు, ప్రాజెక్ట్ డైరెక్టర్ యు సి డి పాపు నాయుడు, జోనల్ కమిషనర్లు, జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్లు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఎస్ ఆర్ యు కోఆర్డినేటర్ రాజమణి, సి టి జి గ్రూప్ సభ్యులు తోపాటు పలువురు స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676